




18
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
శనివారం 05 అక్టోబర్ 2024 : పేజీలు 8


# మర్యాద 'రాజన్న'

## విద్యాబుద్ధులతో పాటు, రాజకీయ సంస్కారాన్ని నేర్పుతున్న చమర్తి



ఎవరైనా రాజకీయాల్లోకి వచ్చారంటే వారి రూటు, వేషం, భాష అన్ని ఒక్కసారిగా పూర్తిగా మారిపోతాయి. రాజకీయాల్లోకి రాకముందు, లేక ఏదైనా పదవి వస్తే చిన్న స్థాయి వార్డు మెంబర్ కూడా జాతీయ నేతగా ఫోజులు కొడుతూ, పార్టీ కోసం ఏమీ చేయకపోయినా అన్నీ తానే చేసామనేలా ఫోజులు కొట్టే ప్రస్తుత పరిస్థితుల్లో విద్యాసంస్థల అధినేతగా, రాజకీయ నాయకుడిగా, సామాజిక వర్గంలో ప్రత్యేక గుర్తింపు పొందిన వ్యక్తిగా, ఒక పార్టీకి ఒక జిల్లా అధ్యక్షుడిగా ఉన్నా కూడా ఎక్కడా తన సంస్కారాన్ని కానీ, మంచితనాన్ని కానీ పక్కన పెట్టకుండా ప్రతిపక్షంలో సమస్యలు ఎదుర్కొన్నప్పుడు, అధికారపక్షంలో అధికారం చేతికి వచ్చినప్పుడు కూడా అంతే హుందాగా రాజకీయాలు చేస్తూ తమ ప్రతిపక్ష పార్టీల తప్పులు నెత్తి చూపారు కానీ, వ్యక్తిగత విమర్శలకు ఎప్పుడు దిగకుండా రాజకీయాలలో మర్యాద ' రాజన్న'గా రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అందరి మన్ననలు పొందుతున్నారు.

**విమర్శల కంటే పనితీరే ముఖ్యం ...అధిష్టానం ఆదేశాలే అతని పనితీరుకు నిదర్శనం**

**పార్లమెంట్ వ్యాప్తంగా టిడిపి బలోపేతమే లక్ష్యం ...విమర్శలకు ప్రతి విమర్శ చేయడం అతనీ తీరు కాదు**

**ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, అధికారపక్షంలో ఉన్నప్పుడు ఒకే తీరు ...ఎదుటివారిని గౌరవించడంలో ఆయన తీరే సపరేటు**

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ చమర్తి జగన్ మోహన్ రాజు ఈ పేరు ప్రస్తుతం టిడిపి అధిష్టానం దగ్గర నుండి అన్నమయ్య జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో పరిచయం లేని పేరు. ఎందుకంటే రాజు విద్యాసంస్థల అధినేతగా ఎంతోమందికి పేదలకు ఉచిత విద్యను అందించి, తమ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యతో అందించి, విద్యతోపాటు సంస్కారాన్ని, సంస్కృతిని నేర్పించి ప్రస్తుతం రాజు విద్యాసంస్థల్లో చదువుకున్న వారు గొప్ప స్థానాల్లో ఉండేందుకు దోహదపడటంతో పాటు, విద్యార్థులను తీర్చిదిద్దడం తోపాటు రాజకీయాలలో కూడా పేదలకు సామాన్యులకు మంచి చేయాలని తలంపుతో రాజకీయాలలో అడుగుపెట్టిన అతి కొద్ది సమయంలోనే తెలుగుదేశం పార్టీలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని, మొన్న జరిగిన ఎన్నికల్లో అన్నమయ్య జిల్లాలో కూటమి అభ్యర్థులు నాలుగు స్థానాల్లో విజయం సాధించేందుకు గట్టిగానే కృషి చేశారు. రాజకీయం అంటే అధికారంలో ఉన్నప్పుడు పెత్తనం కోసం ఆరాటపడటం కాదని, ప్రతిపక్షంలో 7లో



చిన్నమండెం-తొగటపల్లెలో : శ్రీ బాలత్రిపుర సుందరి అలంకారంలో చౌడేశ్వరి దేవి అమ్మవారు.

# బద్వేలులో వైభవంగా దసరా ఉత్సవాలు

## మహాలక్ష్మి గుడిలో ధనలక్ష్మి అలంకారంలో దర్శనం ఇచ్చిన అమ్మవారు



బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేల్ పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులో వెలసి ఉన్న శ్రీ మహాలక్ష్మి దేవస్థానం నందు దసరా బ్రహ్మోత్సవాల భాగంగా శుక్రవారం శ్రీధనలక్ష్మి అలంకార రూపం లోభక్తులకు దర్శన భాగ్యం లభించింది. దేవస్థానం కమిటీ అధ్యక్షులు పీవియన్ ప్రసాద్, కార్యదర్శి రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవి నవరాత్రులు బ్రహ్మోత్సవాలను 11 రోజులు ఘనంగా నిర్వహిస్తున్నామని అందులోభాగంగా రెండవ రోజ వివిధ రకాల పూలతో ఉత్సవ మూర్తికి అలంకరించి ధనలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చేలా ఏర్పాటు చేశామన్నారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళలో భక్తు లకు అమ్మవారి దర్శన భాగ్యం కలిగేల అన్ని విధాల ఏర్పాట్లు చేసా మన్నారు. అమ్మవారిని దర్శించుకుని భక్తులకు ఆలయ పురోహితులు వేదమంత్రాలు కుంకుమార్చనలతో పూజాది కార్యక్రమాలు నిర్వ హించిన అనంతరం వారికి తీర్థ ప్రసాదాలు అందజేస్తున్నామన్నారు. కావున భక్తులందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని అమ్మ వారి కృపకుపార్థులు అవుతారని కోరుకుంటున్నామన్నారు. అనంత రం దేవాలయానికి వచ్చిన ఉభయకర్తలను ఆహ్వానించి వారికి దేవత మూర్తులకు ఆలయ పురోహితులు ద్వారా కుంకుమార్చన పూజాది కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం పూజాది కార్యక్రమంలో పాల్గొ న్న ఉభయ కర్తలకు ఆలయ కమిటీ వారు తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఘ నంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు ట్రెజ రర్ చీదేళ్ళ వెంకటసుబ్బయ్య మాలే పాటి వెంకటసుబ్బయ్య పత్తి శ్రీనివాసులు తుమ్మలపెంట సురేష్ తుమ్మలపెంట సుధాకర్ మాలే పాటి సురేష్ కుమార్ గ్రంధి సుమన్. మహిళా మండలి అక్షరాలు పత్తి రమాదేవి కార్యదర్శి కొలిశెట్టి రుక్మిణి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

### కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు..

దేవి నవరాత్రుల సందర్భంగా రెండవ రోజు శుక్రవారం శ్రీ దుర్గా దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా కమిటీ వారి ఆధ్వర్యంలో చిన్న పిల్లలచే భరతనాట్యం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమా న్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### రాములవారి దేవస్థానంలో..

దసరా బ్రహ్మోత్సవాల భాగంగా శుక్రవారం శ్రీ కూర్మ అవతారంలో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. 6లో

# యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక




చెన్నూరు, మేజర్‌న్యూస్: కడప జిల్లా యుటిఎఫ్ కార్యాలయంలో చెన్నూరు మండల కార్యవర్గ సమావేశం గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యవర్గ సమావేశంలో చెన్నూరు మండల నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ ఎన్నికలో గౌరవాధ్యక్షులుగా పి. శ్రీనివాసులు, అధ్యక్షులుగా యం.నాగిరెడ్డి, సహాధ్యక్షులుగా పి.పార్థసారథి, ఎస్ షకీలా బేగం, ప్రధాన కార్యదర్శిగా ఎ.వీరనారాయణ, ట్రెజరర్‌గా కె.వెంకటేశ్వర రెడ్డి ఎన్నుకునట్లు తెలిపారు. అలాగే జిల్లా కౌన్సిలర్లుగా ఏ.వీరనారాయణ, ఎం నాగిరెడ్డి, బి.లక్ష్మీరాజా, ఏ.రంగనాయకులు మండల కార్యదర్శులుగా జయరాజు, రహీం భాషా, విజయభాస్కర్, బాలగంగాధర్ గాయత్రీ దేవి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా మస్తాన్ ఉబేదుల్లా, మేరి సునీత,మునెమ్మ తదితరులు ఎన్నికయ్యారు.అంతేకాకుండా ఎన్నికల అధికారిగా జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, ఎన్నికల పరిశీలకులుగా జిల్లా సహాధ్యక్షురాలు సుజాత రాణి వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగిరెడ్డి, వీరనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అంతేకాకుండా ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పిఎఫ్, ఏపిజిఎల్ఐ, సరెండర్ లీవ్ బిల్లులు, పదవీ విరమణ బిల్లులు లాంటి ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

# వైయస్ సొంత జిల్లాలో వైయస్ఆర్ సిపికి షాక్



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: సీనియర్ రాజకీయ నాయకుడు మాజీ రాజ్యసభ సభ్యుడు, మాజీ మంత్రి డాక్టర్ మూలే మైసురారెడ్డి కుమారుడు, జమ్మలమడుగు నియోజకవర్గ మాజీ యంఎల్ఎ డాక్టర్ మూలే సుదీర్‌రెడ్డి సోదరుడు, యర్రగుంట్ల మునిస్పాల్ చైర్మన్ మూలే హర్షవర్ధన్ రెడ్డి శుక్రవారం వైయస్ఆర్‌సిపి సభ్యత్వానికి రాజానామా చేసి రాజానామాను తాడేపల్లిలోని మాజీ ముఖ్యమంత్రి వై యస్. జగన్ మోహన్ రెడ్డికి పంపినట్లు తెలిపారు.గత కొంత కాలంగా పార్టీ కార్యకలపాలకు దూరంగా ఉంటున్నా హర్షవర్ధన్ రెడ్డి పార్టీలో సరైన గౌరవం దక్కడం లేదని ఆవేదన వేక్తం చేశారు. తొందరలో బిజెపిలో చేరుతారని గట్టిగా వినపడుతున్నాయి.

# పిడుగు పడి ఆవు కోడెదూడ మృతి



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : పిడుగుపాటుతో ఆవు కోడెదూడ మృతి చెందిన సంఘటన సింహాద్రిపురం మండలంలోని బి చెర్లోపల్లె గ్రామంలో చోటు చేసుకుంది. బి.చెర్లోపల్లి గ్రామానికి చెందిన అన్నవరం సతీష్ కుమార్ రెడ్డి ఆవును కోడెదూడను పొలం వద్ద మేపుతూ ఉన్నాడు. శుక్రవారం సాయంత్రం వర్షం పడుతున్న సమయంలో ఇంట ికి తిరిగి వస్తుండగా పిడుగు పాటుకు ఆవు కోడెదూడ మృతి చెందింది. ఈ సంద ర్భంగా రైతు సతీష్ రెడ్డి మాట్లాడుతూ సుమారు రూ రెండు లక్షల రూపాయలు విలువచేసే ఆవు కోడెదూడ పిడుగు పడి మరణించడం వల్ల తనకు తీవ్ర నష్టం సంభవించిందని బోరున విలపించాడు. ప్రభుత్వం తరపున సతీష్ రెడ్డిని ఆదుకో వాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం

### ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, టిడిపి ఇంచార్జ్ భూపేష్ రెడ్డి

జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపెష్ రెడ్డి ఆధ్వర్యంలో 6 తేదీ ఆదివారం నాడు ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పత్రిక ముఖ్యంగా తెలియజేశారు. జమ్మలమడుగు పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఉండేటువంటి పేద ,మధ్యతరగతి ప్రజల కోసం ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం ఏర్పాటు చేయబడిందని తెలిపారు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరంలో క్యాన్సర్, గుండెకి సంబంధించి, కీళ్ల నొప్పులు, ఎముకలు, గ్యాస్ట్రో ఎంటరాలజీ, ప్లాస్టిక్ సర్జరీ అవసరం ఉన్నవారికి అత్యాధునిక సదుపాయాలతో బెంగళూరు వైదేహి సూపర్ స్పెషాలిటీ వారిచే ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించబడునని తెలిపారు. ఆరోగ్య శిబిరం సందర్శించేవారు. జమ్మలమడుగు ముద్దనూరు రోడ్డులోని ఆర్ఆర్ క్లబ్ నందు ఉదయం 9 గంటలకు ప్రారంభించబడుతుందని తెలియజేశారు.

# రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటిలకు ఎంపిక

### జడ్పీ బాలుర హెచ్ఎం హర్షం



వేంపల్లె, మేజర్‌న్యూస్: ఈనెల 7 నుంచి 9వ తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటిలకు విధ్యార్థులు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్ తెలిపారు. స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆదిశేషారెడ్డి, వెంకటశ్రీరామ్, పుణేష్ కుమార్, సాయి, విష్ణు, ఈశ్వర్, లగడి ఆనంద్ లు రాజమండ్రిలో జరిగే రాష్ట్ర పోటీల్లో పాల్గొంటారన్నారు. వీరి ఎంపిక పట్ల హెచ్ఎం శివమునెమ్మ హర్షం వ్యక్తం చేసి, అభినందించారు. ఈ కార్యక్రమంలో పిడీలు జయప్రద, ఫ్రాన్సిస్ రవికుమార్ పాల్గొన్నారు.

# వర్షానికి వరిగిన వరిపంటలు

### పరిశీలించిన వ్యవసాయ అధికారి



వేంపల్లె, మేజర్‌న్యూస్: మండలంలోని ఇడుపులపాయ, అలిరెడ్డిపల్లి గ్రామాల్లో గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి వరి పంటలు నేలకు వరిగాయి. దీంతో శుక్రవారం మండల వ్యవసాయ అధికారి రాజేంద్ర ప్రసాద్ వరి పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షానికి దాదాపు 40–50 ఎకరాల వరకు వరి పంట నేలకు వరిగినట్లు వెల్లడించారు. వరిసాగు చేసే రైతులు పంట తట్టుకునే విధంగా నాణ్యమైన రకాలతో పాటు సరైన రీతిలో ఎరువుల వాడకం చేయాలన్నారు. ఎక్కువగా నైట్రోజన్ ఎరువులు, తక్కువగా పొటాష్ ఎరువులు వాడకం వల్ల తక్కువ పాటి వర్షానికి వరుగుతాయన్నారు. అలాగే వరిగిన వరిపంటలపై రైతులకు తగిన సలహాలు సూచనలు చేశారు.

# ముద్దనూరు, ఉప్పలూరులలో జ్వరాలపై సర్వేలు



ముద్దనూరు, మేజర్‌న్యూస్: ముద్దనూరు పట్టణంలోని 6వ వార్డులో, అలాగే ముద్దనూరు మండలంలోని ఉప్పలూరు గ్రామంలో జ్వరాల పైన సర్వేలను చేపట్టడం జరిగింది. అలాగే దోమల లార్వాలు పైన కూడా సర్వేలు చేయడం జరిగింది. ముద్దనూరు టౌన్‌లోని 6వ వార్డులలో ఫీవర్ సర్వే అలాగే దోమల లార్వా సర్వేని కూడా చేయడం జరిగిందని, ముద్దనూరు పట్టణంలో జరిగిన ఈ ఫీవర్ సర్వే, లార్వా సర్వే లను హెల్త్ సూపర్వైజర్ శోభకుమారి చేపట్టడం జరిగిందని ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విస్తరణాధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇకపోతే ముద్దనూరు మండలం ఉప్పలూరు గ్రామంలోని కరెంటు బజార్ వీధిలో ఫీవర్ సర్వే అలాగే దోమల లార్వా సర్వే కార్యక్రమాన్ని కూడా చేపట్టడం జరిగిందని ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర, ఆరోగ్య విస్తరణాధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. డ్రైడేను పాటించే విషయమై ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఎవరికి ఎలాంటి జ్వరాలు వచ్చినా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని తెలిపినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# గండి క్షేత్రం పేరుతో పాస్ బుక్ నమోదు చేయండి

### తహసిల్దార్‌కు గండి ఈవో వినతి



చక్రాయపేట, మేజర్‌న్యూస్: గండి క్షేత్రం వీరాంజనేయ స్వామి దేవస్థానానికి సంబంధించిన భూమిని గుర్తించామని ఆలయ ఈవో వెంకటసుబ్బయ్య తెలిపారు. ఖాజీపేట మండలం చెన్నముక్కపల్లె గ్రామంలో సర్వే నెంబర్ 192/3 నందు 0.21 సెంట్ల భూమి గండి క్షేత్రం పై ఉన్నట్లు గుర్తించామన్నారు. అదే విషయమై ఖాజీపేట తహసిల్దార్ గారికి తెలియపరచి దేవాదాయ శాఖకు సంబంధించి ఉన్న భూమిని సర్వే చేయించి గండి క్షేత్రంపై పాసుబుక్ మంజూరు చేయవలసిందిగా ఎమ్మార్వో కు వినతి పత్రం అందేజేసినట్లు ఆలయ ఈవో వెంకటసుబ్బయ్య తెలిపారు. పాసుబుక్ మంజూరు చేసేందుకు సర్వే చేయించి త్వరతగిన ప్రకీయ ను పూర్తి చేస్తామని ఖాజీపేట తహసిల్దార్ గండి ఈవోకు హామీ ఇచ్చారు.

# ఎరువులు, పురుగు మందులు షాపులను తనిఖీ చేసిన ఏడిఏ



మైదుకూరు, మేజర్‌న్యూస్: మైదుకూరు మండలంలోని ఎరువులు, పురుగు మందులు షాపులను ఏడిఏ కృష్ణమూర్తి, మండల వ్యవసాయ అధికారి ప్రసన్న ఆధ్వర్యంలో తనిఖీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా యూరియా ధరలను ఎమ్మార్పీ రేట్లకే ఇవ్వవలసిందిగా సూచించడమైనది, పురుగుమందులు అనుమతి లేనివి అమ్మినచో వారి యొక్క లైసెన్సులు క్యాన్సిల్ చేయబడును అనుమతి ఉన్న పురుగుమందులు మాత్రమే బిల్లులతో సహా రైతులకు విక్రయించాలని కోరడమైనది, రైతులు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఒరిజినల, డూప్లికేట్ అని పురుగుమందులను రైతులు నిర్ధారించుకోవాల్సిందిగా కోరడమైనది.

# పలువురు కుటుంబాలకు పరామర్శ

### వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతినిధి సతీష్ రెడ్డి



చక్రాయపేట, మేజర్‌న్యూస్: మండలంలోని చిలేకాంపల్లె, గండికోవూరు గ్రామాల్లో ఇటీవల మరణించిన వారి కుటుంబీకులను వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి. సతీష్ కుమార్ రెడ్డి పరామర్శించారు గండికోవూరులో మోపూరు సుబ్బారెడ్డి అనారోగ్య కారణంగా మృతి చెందడంతో ఆయన సతీమణి నారాయణమ్మ కొడుకు పవన్ కుమార్ రెడ్డిలను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం చిలేకాంపల్లె లో అనారోగ్యంతో మృతి చెందిన దేశాయ్ రామలింగారెడ్డి ఇంటికి వెళ్లి ఆయన సతీమణి విమలమ్మ కొడుకు విద్యాసాగర్ రెడ్డి సోదరుడు రవిచంద్ర రెడ్డి లను పరామర్శించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డి పార్టీ, కిరణ్ కుమార్ రెడ్డి, బాలకృష్ణ, ఈశ్వర్ రెడ్డి, సుధాకర్, రామంజుల్ రెడ్డి యోగాంజులు, మాధవరెడ్డి, చిదంబరెడ్డి, శివారెడ్డి రమణారెడ్డి, రాజారెడ్డి, ఆదిరెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పీలేరు 9 మద్యం షాపులు

## సిఐ సుబ్బారెడ్డి



పీలేరు మేజర్ న్యూస్ పీలేరు సర్కిల్ పరిధిలోని పీలేరు కలకడ కేవీ పల్లి మండలం 9 మద్యం షాపులు మంజూరయ్యాయని. వీటిలో ఆరు పీలేరుకు, ఒకటి కె.వి పల్లి, రెండు కలకడ ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన తెలిపారు. రెండు సంవత్సరాల గడువుతో ఒక్కొక్క షాపుకు సంవత్సరానికి 65 లక్షలు ప్రభుత్వ రుసుము చెల్లించాలని, కె.వి పల్లి లో ఒక షాపుకు 55 లక్షలు , కలకడ రెండు షాపులకు ఒక్కొక్క షాపుకు రెండు లక్షలు చెల్లించాలని ఈ మధ్యన దుకాణాలు అన్ని విద్యాసంస్థలకు దేవాలయాలకు గుడులకు బడులకు 100 మీటర్లు లోపు ఉండరాదని ఆయన తెలిపారు. ఈనెల 9వ తేదీన దరఖాస్తు స్వీకరణ ఉంటుందని, 11వ తేదీ ఎక్సైజ్ కార్యాలయంలో లాటరీ పద్ధతి ద్వారా షాపులను మంజూరు చేస్తారని ఎక్సైజ్ సిఐ సుబ్బారెడ్డి తెలిపారు.

# ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డికి ఘన సన్మానం



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండల నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన ఉపేంద్ర రెడ్డికి స్థానిక నాయకులు, అధికారులు ఘనంగా సన్మానించి సాదర స్వాగతం పలికారు. ఉదయం పీలేరు నుండి బదిలీపై వచ్చిన ఉపేంద్ర రెడ్డిని కూటమి మండల నాయకుడు ముద్దలదొడ్డి శంకర్ రెడ్డి దుశ్యాలువ, పూల మాలలతో సత్కరించారు. పూర్తిగా వెనుకబడిన మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. మండల ఈవోఆర్డి దిలీప్ కుమార్ నాయక్, ఏవో థామస్, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, జూనియర్ అసిస్టెంట్ వివేకానంద, ఏపీఓ అంజనప్ప, కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు నరసింహులు ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి ని సన్మానించి శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి మాట్లాడుతూ మండల అభివృద్ధికి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని ఇందుకు మండల స్థాయి అధికారులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు, అధికారి పార్టి నాయకులు, కార్యాలయ సిబ్బంది సహకారం అందించాలని కోరారు.

# డిజిటల్ డిఫెన్స్ ది ఆర్ట్ అండ్ సైన్స్ ఆఫ్ ఎతికల్ హాకింగ్‌పై అవగాహన సదస్సు



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ అన్నమాచార్య యూనివర్సిటీ, రాజంపేట నందు శుక్రవారం డిజిటల్ డిఫెన్స్ ది ఆర్ట్ అండ్ సైన్స్ ఆఫ్ ఎతికల్ హాకింగ్ అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జి భరత్ కుమార్, సిఈఓ, లైఫాక్స్ టెక్నాలజీస్ వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక రంగంలో విద్యార్థులకు ఎతికల్ హ్యాకింగ్ గురించి అవగాహన కల్పించారు. భవిష్యత్తులో హ్యాకింగ్ ను తట్టుకుని నిలబడేలా స్ఫూర్తిని పెంచారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్ మల్లికార్జున రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, సిఎస్ఈ హెచ్ఓడీ డాక్టర్ ఎం సుబ్బారావు, ఏఐడీఎస్ హెచ్ఓడీ డాక్టర్ పి ఫణీంద్ర కుమార్, ఏఐఎంఎల్ హెచ్ఓడి డాక్టర్ టి హరికృష్ణ, కో-ఆర్డినేటర్ డాక్టర్ మెరిన్ ప్రసన్న, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ గురించి మాట్లాడే నైతిక అర్హత పవన్‌కళ్యాణ్‌కు లేదు

## ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు



పీలేరు మేజర్ న్యూస్ అధికారం లోకి వచ్చాక రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ వేషం, భాషా రెండు మారాయి అని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల. అమృత్ తేజ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్యూలర్ పార్టీగా ఉన్న జనసేన కాస్త రైటిస్ట్ పార్టీగా మారిందా అనే సందేహం రాష్ట్ర ప్రజలకు కలుగుతోంది అని అన్నారు. బాధ్యత కలిగిన పదవిలో ఉండి, ఒక మతానికి చెందిన వేషాన్ని వేసుకుని, ఆ మతమే ముఖ్యమని మాట్లాడుతుంటే ఇతర మతాలకు అభద్రతాభావం ఉండదా..అని ప్రశ్నించారు? మతం అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడం ఆర్ఎస్ఎస్ సిద్ధాంత మైతే.. అదే సిద్ధాంతానికి పవన్ కళ్యాణ్ డబుల్ ఏజెంట్ అయ్యారు అని అన్నారు. ప్రధాని మోదీ దర్శకత్వంలో యాక్టింగ్ చేసే మీకు శ్రీ రాహుల్ గాంధీ గురించి మాట్లాడే నైతికత లేదు అని మండిపడ్డారు. మణిపూర్ , గోద్రాలలో ఊచకోత కోసింది బీజేపీ పార్టీ కాదా అని ప్రశ్నించారు? అటువంటి పార్టీకి మద్దతు ఇచ్చిన మీరు లౌకికవాదం పాటించాలని చెప్తే నమ్మమంటారా ? ఈ దేశంలో ప్రేమ, సమానత్వం, సోదరభావం పెంపొందించేందుకు రాహుల్ గాంధీ వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. అటువంటి వ్యక్తి గురించి మాట్లాడి పవన్ కళ్యాణ్ స్థాయిని దిగజార్చుకోవద్దు అని తెలిపారు. మరో సారి రాహుల్ గాంధీ గురించి అనవసరంగా పిచ్చి పిచ్చిగా మాట్లాడితే అదే రీతిలో సమాధానం చెప్తాం అని హెచ్చరించారు.

# శాస్త్రోక్తంగా దశమహావిద్య యజ్ఞం

## - వెంకటేష్ స్వామి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహణ



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లె ఎగువ కురవంకలోని శ్రీ భువనేశ్వరీదేవి ఆలయంలో శుక్రవారం దశమహావిద్య యజ్ఞాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు స్వామి వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ యజ్ఞం జరిగింది. ఇందులో భాగంగా భక్తులు పెద్దసంఖ్యలో హాజరై తిలకించారు. ఈ సంద ర్భంగా స్వామి వెంకటేష్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భువనేశ్వరీదేవి ఆలయంలో శాస్రోక్తంగా, భక్తిశ్రద్ధలతో యజ్ఞాన్ని నిర్వహించినట్లు చెప్పారు. కాగా పదిరోజులపాటు ఈ యజ్ఞం జరుగుతుందన్నారు. నిత్య చండీ, వనదుర్గ, సుదర్శన, రుద్రహోమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో జనుల మనుగడ, లోకకళ్యాణం, పశుపక్షాదులు, భూమిపై నివసించే ఇతర జీవులు సైతం ఆనందంగా, సంతోషంగా జీవించాలనే ఉద్దేశ్యం తోనే ఈ యజ్ఞం తలపెట్టినట్లు వివరించారు. రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి, దేశసంపద బాగా వృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ యజ్ఞానికి శ్రీకారం చుట్టినట్లు స్పష్టం చేశారు. ఈ యజ్ఞం సనాతన ధర్మానికి మూల కారణమన్నారు. ఇందులో భాగంగా సుమారు 24 ఏళ్ల నుంచి ఏటా నవరాత్రి ఉత్సవాల్లో ఈ యజ్ఞాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. యజ్ఞం నిర్వహణతో సమాజంలో శాంతి లభిస్తుందన్నారు. లోకం పచ్చగా ఉండి జనులు, జీవులు, పశుపక్షాదులు ఆనందంగా జీవిస్తాయన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు యజ్ఞం నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో హాజరై తిలకించారు. అనంతరం ఆలయ సిబ్బంది తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పు శ్రీనివాసులు, వేదపండితులు, ఆలయసిబ్బంది, భక్తులు, పాల్గొన్నారు.

# పేదలకు ఆయుష్మాన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోండి

## - సైనిక సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు వినతి



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : ఆయుష్మాన్ కార్డులు పేదలకు అందేలా చర్యలు తీసుకొమ్మని, సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసులు నాయుడు పేర్కొన్నారు. ఈ విషయం పైన కంచర్ల శ్రీనివాసులు నాయుడు మదనపల్లి ఎంపిడిఓ కార్యాలయంలో కలసి,ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కంచర్ల శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన "ఆయుష్మాన్ భారత్" పథకం ద్వారా సంవత్సరానికి 5 లక్షలు వరకు కేంద్ర ప్రభుత్వం వారి ఆరోగ్య కార్డులు పేదలకు అండగా నిలుస్తుందన్నారు. కావున ఇతర రాష్ట్రలలోని కార్పొరేట్ ఆసుపత్రులో కూడా వీరికి ఉచిత వైద్య సదు పాయం ఈ పథకం ద్వారా వీరికి కలవన్నారు. కాని దానికి సంబంధించిన కార్డులు సచివాలయం లోకి వచ్చి నెలలు గమిస్తున్నప్పటికీ కూడా,సిబ్బంది ప్రజలకు ఆ కార్డులు ఇవ్వడం లేదన్నారు. దయవుంచి ఈ సమస్యను త్వరగా పరిష్కరించి, ప్రజలను ఆదుకోవలని తెలిపారు.

# చిన్నారి అస్పియా మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి

## - మదనపల్లిలో ముస్లిం మతపెద్దలు,యువత శాంతి ర్యాలీ మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా సంఘీభావం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలో ముస్లిం మతపెద్దలు శుక్రవారం పుంగనూరు పట్టణానికి చెందిన అస్పియా అంజుమ్ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ స్థానిక బెంగళూరు బస్టాండ్ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు పెద్దఎత్తున శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా సంఘీభావం తెలిపారు. అనంతరం సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ కి పుంగనూరు పట్టణానికి చెందిన అస్ఫీయ అంజూంను కిరాతకంగా హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వినతి పత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన సబ్ కలెక్టర్ చిన్నారి హత్య ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి దోషులను కఠినంగా శిక్షించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 7 సంవత్సరాల చిన్నారిని అతి కిరాతకంగా హత్య చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని శాంతియుత ర్యాలీ చేపట్టిన ముస్లిం సోదరులకు ధన్యవాదాలు తెలియజేశారు. చిన్నారి హత్యకు కారకులైన వారిని తెలుగుదేశం ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని హామీ ఇచ్చారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో సామాన్యులకు న్యాయం జరుగుతుందని ముస్లిం మత పెద్దలు యువతకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున మత పెద్దలు ముస్లిం,యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జె.ఎన్.టి.యు బాస్కెట్‌బాల్ జట్లకు ప్రతినిధులుగా మిట్స్ విద్యార్థులు

కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు (జె.ఎన్.టి.యు) యూనివర్శిటీ బాస్కెట్‌బాల్ టీంకు ప్రతినిధులుగా ఎంపికయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ బి.టెక్ మూడవ సంవత్సరము జీవన్ బాస్కెట్‌బాల్ టీం పురుషుల టీంకు, నిహిత కృష్ణ, లక్ష్మి తనూజ పీ.వైష్ణవిలు (జె.యెన్.టి.యు) యూనివర్శిటీ బాస్కెట్‌బాల్ మహిళల టీంకు ప్రతినిధులుగా ఎంపికయినట్లు ఆయనన్నారు. ఎంపికయిన విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్



దామోదరన్,అధ్యాపకులు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# అనుభూతులు పంచేలా డిజే లండన్ బ్రిడ్జ్ ఎగ్జిబిషన్

## ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ప్రజలకు కొత్త అనుభూతులు పంచడానికి,కుటుంబ సమేతంగా ఆహ్లాదకరంగా గడపడానికి డిజే లండన్ బ్రిడ్జ్ ఎగ్జిబిషన్ ఎంతో అనువుగా ఉంటుందని ఎమ్మెల్యే షాజహాన్ బాష పేర్కొన్నారు.ఎగ్జిబిషన్ నిర్వహకుల ఆహ్వానం మేరకు కదిరి రోడ్డు టిప్పు సుల్తాన్ మైదానంలో ఏర్పాటు చేసిన డిజే లండన్ బ్రిడ్జ్ ఎగ్జిబిషన్ ను గురువారం రాత్రి ఎమ్మెల్యే షాజహాన్ బాషా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ముందుగా ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు ఎగ్జిబిషన్ కో-ఆర్డినేటర్ కలకడ వేణుగోపాల్ ఆధ్వర్యంలో అపూర్వ స్వాగతం పలికారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషాతోపాటు అతిథులను ఘనంగా సన్మానించారు.ఎగ్జిబిషన్ కో-ఆర్డినేటర్ కలకడ వేణుగోపాల్ ఎగ్జిబిషన్ వివరాలను ఎమ్మెల్యేకు వివరించారు.కుటుంబ సమేతంగా అలరించే,ఆహ్లాద పరిచే,ఆకట్టుకునే ప్రదర్శన వివరాలను ఎమ్మెల్యేకు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ మదనపల్లె పట్టణంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా డీజే లండన్ బ్రిడ్జి ఎగ్జిబిషన్ ఎన్నో వింతలు,విశేషాలతో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.ఈ ఎగ్జిబిషన్‌లో ఐరోపా నగరం, ఈజిప్ట్, గ్రీస్, బ్రిటన్, రష్యా రాయల్ మ్యూజియం చిన్నారులు,యువతను ఆకర్షించేలా ఏర్పాటు చేశారు.అంతేకాకుండా ఎగ్జిబిషన్‌లో వివిధ రకాల రుచికరమైన వంటకాలు కూడా దొరకడం సంతోషకరమన్నారు.దసరా సెలవుల్లో తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి ఈ ఉత్తేజకరమైన ఎగ్జిబిషన్‌కు విచ్చేసి వారికి మంచి జ్ఞాపకాలను అందించాలన్నారు.మదనపల్లె పట్టణ ప్రజలతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలందరూ కూడా ఈ ఎగ్జిబిషనుకు విచ్చేసి తిలకించాలని కోరారు.మదనపల్లెలో 45 రోజుల పాటు టిప్పు సుల్తాన్ మైదానంలో ఎగ్జిబిషన్ కొనసాగుతుందని ఎగ్జిబిషన్ కో-ఆర్డినేటర్ కలకడ వేణుగోపాల్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాదెళ్ల విద్యాసాగర్,ఎస్.ఏ.మస్తాన్, షంషీర్,ముసలికుంట నాగయ్య,బాలుస్వామి, జోళపాలెం దేవేంద్ర (చిన్ని),రామిశెట్టి కృష్ణ (కమలామద్రి),యర్రబల్లి వెంకట రమణారెడ్డి,కంచర్ల మల్లికార్జున నాయుడు,రామినేని సహదేవ నాయుడు,హోటల్ శంకర్,రామిశెట్టి నీలకంఠ,నిఖిల్ సాయి,నాగార్జున బాబు,బాబా,మల్లికార్జున,పూలకుంట్ల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రిని కలిసిన ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : రాష్ట్ర మైనారిటీ శాఖ, న్యాయశాఖ మంత్రి ఎన్.యండి.ఫారూఖ్,తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావులని శుక్రవారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, స్టేట్ సివిల్ సప్లయ్స్ డైరెక్టర్ ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా పుష్పగుచ్చం అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్ మాట్లాడుతూ రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి,టిడిపి రాష్ట్ర తనను ఆప్యాయంగా పలకరించి,పార్టీకి చేస్తున్న సేవలపై అభినందించారన్నారు.అదేవిధంగా పార్టీ,నాయకులకు అండగా నిలబడి వారి సంక్షేమానికి కృషి చేయాలని సూచించారన్నారు.తంబళ్లపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు,యువ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారన్నారు.అనంతరం సివిల్ సప్లయ్స్ స్టేట్ డైరెక్టరుగా ఎంపికైనందుకు ప్రశంసించారన్నారు ప్రశంసించారన్నారు. ఆమె వెంట కురబలకోట టిడిపి మాజీ మండల అధ్యక్షులు వై.జి.సురేంద్ర, ఇతర తంబళ్లపల్లి పార్టీ నాయకులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల



రాజంపేట, మేజర్ న్యూస్ తిరుమల బ్రహ్మోత్సవాలు సందర్భంగా దేవ దేవుడు శ్రీ వెంకటేశ్వర స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడానికి సతీ సమేతంగా శుక్రవారం నాడు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని రేణిగుంట విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు స్వాగతం పలిచారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన అరవ శ్రీధర్, సాయి వికాస్ రెడ్డి



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ తిరుమల పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి టిడిపి యువనేత ముక్కా సాయి వికాస్‌రెడ్డి, ఎమ్మెల్యే అరవశ్రీధర్ స్వాగతం పలికారు. తిరుమల బ్రహ్మోత్సవాలలో దేవదేవుడు శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించడానికి విచ్చేసిన నారాచంద్రబాబు నాయుడు వారి సతీమని భువనేశ్వరికి రేణిగుంట విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికారు.

# 14 నుండి 21 వరకు పల్లె పండుగ వారోత్సవాలు

## కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి, మేజర్ న్యూస్ అక్టోబర్ 14 నుండి 21 వరకు పల్లె పండుగ వారోత్సవాలు కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ప్రజా సమస్యల పరిష్కార వేదిక హాలు నందు డ్వామా పిడి మద్దిలేటి, ఎస్ఈపిఆర్ దయాకర్ రెడ్డి, ఏఈపిఆర్ ఏపీఓలతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ టెలి కాన్ఫరెన్స్ పెట్టినప్పుడు ప్రతి ఒక్కరూ టెలి కాన్ఫరెన్స్‌కు హాజరు కావాలన్నారు. గ్రామ సభలు జనరేట్ అయిందని అక్టోబర్ 14 నుండి 21 వరకు పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహించాలన్నారు. వారోత్సవాల సమయంలో మంజూరైన అన్ని ఎంజిఎన్ఆర్జిఎస్ మెటీరియల్ కాంపోనెంట్ పనులను గ్రౌండింగ్, జియో టాకింగ్ పూర్తి చేయాలన్నారు. ఇసుక ఎత్తి ట్రాక్టర్ లో వేసేకి రూ.330 కట్టాలన్నారు. బల్క్‌గా ఇసుక కావాలంటే లెటర్ పెడితే ఒకరోజులో మంజూరు చేస్తానన్నారు. ఎక్కడైతే అప్రూవల్ ఇచ్చామో అక్కడ జియో ట్యాగింగ్ పూర్తి చేయాలన్నారు. వారంలో ఒకరోజు టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తానని, టెలికాన్ఫరెన్స్ నిర్వహించినప్పుడు ప్రతి ఒక్కరూ తప్పక హాజరు కావాలని ఆదేశించారు. మంత్రితో సంప్రదింపులు జరిపి వారోత్సవాల షెడ్యూల్ ను ముగించాలన్నారు. ప్రతి మండలానికి సంబంధించిన ఏ ఈ లను ఎన్ని పూర్తి చేశారని అడిగి తెలుసుకున్నారు.

# కుంకుమ అలంకారంలో దర్శనమీచ్చిన శ్రీచౌడేశ్వరి దేవి



మదనపల్లె, మేజర్ న్యూస్ : పట్టణంలోని నీరు గట్టు వారిపల్లె నందు వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగు తున్నాయి.ఇందులో భాగంగా రెండవ రోజైన శుక్రవారం కుంకుమ అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.అమ్మవారి దర్శనం కోసం పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. శ్రీచౌడేశ్వరీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆలయంలో భక్తులకు అల్పా హార ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అల్పాహార దాతలు రామిశెట్టి రత్న మయ్య వారి కుటుంబ సభ్యులు,సిరివెల్ల ప్రసాద్ వారి కుటుంబ సభ్యులు భవానీ నరసింహులు వారి కుటుంబ సభ్యులు అంజనమ్మ, మల్లికార్జున వారి కుటుంబ సభ్యులు వితరణ చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు పురాణం చంద్రశేఖర్ మాట్లాడుతూ అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తాదులందరూ సాంప్రదాయ దుస్తులలో ఆలయానికి విచ్చేసి అమ్మ వారిని దర్శించి కృపకు పాత్రులు కాగలరని కోరారు.అమ్మవారిని దర్శించు కొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశామన్నారు.అదేవిధంగా అల్పా హార దాతలను ఆలయ కమిటీ సత్కరించారు.ఆలయంలో రోజు ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకము, తీర్థప్రసాద వినియోగము, సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, మహా మంగళహారతులు, తీర్థ ప్రసా దముల వినియోగం జరుగుతుందని వివరించారు. కావున దసరా నవరాత్రి వేడుకల్లో పురప్రజలు అమ్మవారి భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారికృపాకటాక్షానికి పాత్రులు కావాలని కోరారు.

# రాజ రాజేశ్వరి దేవి అలంకారంలో శ్రీ వాసవాంబ



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన ఒంటిమిట్ట మెయిన్ బజార్‌లో ఉన్న అమ్మవారిశాలలో శుక్రవారం రెండవ రోజు మండల పురోహితులు, అమ్మవారిశాల అర్చకులు ఏలేశ్వరం. గురుస్వామి శర్మ ఆధ్వర్యంలో ఉదయం అదనపు అర్చకులు రామావజుల. శ్రీకాంత్ శర్మ, ఏలేశ్వరం. బాల గురునాథ శర్మ, ఏలేశ్వరం. గురు దీక్షిత్ శర్మ, పురాణం. జయేంద్ర శర్మ కన్యకా పరమేశ్వరి మాతకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. ముందుగా మహా గణపతి పూజ, పంచపాలక, అష్టదిక్పాలక, నవ గ్రహ, అమ్మవారి ప్రధాన కలిశ మంటపారాధన, అమ్మవారి మూల,ఉత్సవ వరులకు పురుష సూక్త, లక్ష్మీ సూక్త ప్రకారంగా శాస్త్రోక్తంగా పంచామృత అభిషేకాలు, నూతన వస్త్ర ధారణ, కనక భూషణ పుష్పతరువులతో ప్రత్యేక అలంకరణ, సహస్రనామార్చన, అష్టోత్తర కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం అమ్మవారికి మహా నివేదన, మంగళ హారతి తీర్థ ప్రసాద వినియో గము నిర్వహించడం జరిగింది. ఆర్యవైశ్యులు భక్తిశ్రద్ధలతో ఆలయానికి వచ్చి అర్చకులు అమ్మవారికి నిర్వహించే పూజా కార్యక్రమాల్లో మంగళ హారతి తీర్థప్రసాదాలు స్వీకరించారు. రెండవరోజు శుక్రవారం సాయంత్రం శ్రీ కన్యకా పరమేశ్వరి మాత రాజ రాజేశ్వరి దేవి అలంకారంలో ఆలయానికి వచ్చిన భక్తులకు దర్శన భాగ్యం కల్పించనుంది.

# మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి రాజీనామా పత్రాన్ని వెనక్కి తీసుకోవాలి

### మాజీ ఎమ్మెల్యే, కౌన్సిలర్లు



యర్రగుంట్ల మేజర్‌న్యూస్: మాజీ మంత్రి మైసూర్ రెడ్డిని చూసి మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు యర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ టికెట్ ఇచ్చాం అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ ఒక్క కౌన్సిలర్ తో సంప్రదించకుండా వ్యక్తిగతంగా వైఎస్ఆర్ పార్టీకి రాజీనామా చేయడం దారుణం అన్నారు. ఆ రోజు 19 మంది కౌన్సిలర్లు వైఎస్ఆర్ పార్టీ తరఫున గెలిచి నిన్ను మున్సిపల్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇప్పుడు కౌన్సిలర్లకు అందుబాటులో ఉండి, అండగా ఉండి వైఎస్ఆర్ పార్టీని నడిపించాల్సిన బాధ్యత నీదే అన్నారు. కానీ ఇప్పుడు నీవు ఎవరిని సంప్రదించకుండా వ్యక్తిగతంగా పార్టీకి రాజీనామా చేయడం ద్రోహం చేసింది అన్నారు. వైఎస్ఆర్ పార్టీ ద్వారానే నీవు చైర్మన్ అయినట్లు గుర్తు చేసుకోవాలన్నారు. ఇప్పటికైనా రాజీనామా పత్రాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు లేకపోతే 19 మంది కౌన్సిలర్లు కలిసి నిరసన చేయాల్సి వస్తుందన్నారు. ఆరోజు మా పెద్దనాన్న మాజీ మంత్రి మైసరా రెడ్డిని చూసి చైర్మన్ పదవి నీకు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పుడు నీవు వ్యక్తిగత కారణాలను సాకుగా చూపి వైఎస్ఆర్ పార్టీకి రాజీనామా చేయడం తల్లి పాలు తాగి రొమ్ము గుద్దినట్లుగా ఉందన్నారు.ఇప్పటికైనా నువ్వు చేసిన తప్పును తెలుసుకొని రాజీనామా పత్రాన్ని ఎన్నిక తీసుకోవాలని అందరి కౌన్సిలర్లు తరఫున తెలియజేశారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరినీ దర్శించుకున్న మాజీఎమ్మెల్యే విజయమ్మ.. సమన్వయకర్త రితీష్ రెడ్డి..

బద్వేల్, మేజర్‌న్యూస్: దేవి నవరాత్రుల సందర్భంగా బద్వేల్ ఆర్యవైశ్య కొత్తగా సంఘం ఆహ్వానం మేరకు శుక్రవారం బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే సమన్వయకర్త నితీష్ రెడ్డి రాక కొరకు వర్తక సంఘం అధ్యక్షులు కే.వి సుబ్బారావు కార్యదర్శి కొలి శెట్టి నాగరాజా ట్రెజరర్ ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్ వర్తక సంఘంకమిటీ సభ్యులు మాజీఎమ్మెల్యే సమన్వయకర్త నితీష్ రెడ్డి పుష్పగుచ్ఛం అందిం చారు మంగళ వాయిద్యాల నడుమ దేవస్థానంలోనికి ఆహ్వానం పలికారు. అనంతరం వర్ధక సంఘం ఆధ్వర్యంలో వారి వారి నామ గోత్రాలతోఅమ్మవారి కి వేద పండితులు పూజలు నిర్వహించి వారిని ఆశీర్వచనం అందించారు. అనంతరం వర్తక సంఘం అధ్యక్షులు కే వి సుబ్బారావు గజమాల శాలవాతో ఘనంగా సన్మానించారు కార్యదర్శి నాగరాజు ట్రెజరర్ చంద్రశేఖర్ అమ్మవారి పటాన్ని అందజేశారు . ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కనుమర్ల పూ టీ వరప్రసాద్ మహాలక్ష్మి దేవస్థానం అధ్యక్షులు పివిఎన్ ప్రసాద్ భూపాలం నాగరాజా తదితరులుతెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు



మైదుకూరులో లక్ష్మీ మాధవరాయ స్వామి ఆలయంలో గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన పార్వతీ దేవి అమ్మవారు.

# వైభవంగా దేవీ నవరాత్రుల దసరా ఉత్సవాలు ప్రారంభం



కమలాపురం, మేజర్ న్యూస్ : కమలాపురం నగర పంచాయతీలో వెలసిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి మొదటి రోజు ఆర్యవైశ్య మహిళా మండలి మహిళలచే కలిశ సేవతో దసరా ఉత్సవాలు ప్రారంభించారు. నేటి నుండి పది రోజులపాటు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి ప్రత్యేక హెూమాలు, అభిషేకాలు, పూజలు ఆర్యవైశ్య సంఘం సభ్యుల సహకారంతో నిర్వహించనున్నరు. కమలాపురం నలుమూలల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకోనున్న భక్తులు. ప్రతి రోజు రాత్రి వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్న దసరా ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఫ్రీహెూల్డ్ భూములపై జరిగిన అవకతవకలపై 15 మందికి నోటీసులు

### కలెక్టర్ శివశంకర్ లోతేటి

కడప, మేజర్‌న్యూస్: : ఫ్రీహెూల్డ్ భూములపై జరిగిన అవకతవకలపై 15 మందికి నోటీసులు జారీ చేసి.. వారు సంజాయిషీను సమర్పించాలని ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు మైదుకూరు మండలంలో ఫ్రీహెూల్డ్ భూములపై వచ్చిన ఆరోపణల మేరకు రీ ఎంక్వాయిరీ చేసి అక్కడ జరిగిన అవకతవకలు తప్పులు జరిగినట్లు గుర్తించామన్నారు. దీంతో ఆ సమయంలో అక్కడ పనిచేసిన ఒక తహశీల్దార్ తో పాటు 14 మంది వీఆర్వోలపై క్రమశిక్షణా చర్యలు తీసుకొనుటకు గాను నిర్ణయించి వారి నుండి వివరణ సమర్పించాలని ఉత్తర్వులు జారీచేశామన్నారు. వారి నుండి వివరణ, సంజాయిషీలు అందిన తరువాత తదుపరి చర్యలు తీసుకుంటామని కలెక్టరేట్ ఆ ప్రకటనలో తెలిపారు.



బ్రహ్మంగారిమఠంలో శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు.



కమలాపురంలో శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు.

# యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ 57వ వ్యవస్థాపక దినోత్సవం

వేముల, మేజర్‌న్యూస్ : వేముల మండలం యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ తన 57వ వ్యవస్థాపక దినోత్సవాన్ని శుక్రవారం జాదుగూడ, తుర్మిడి, తుమ్మలపల్లె మరియు ఇతర యూనిట్లలోని ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ మిల్లు నుండి ప్రముఖులు, ఉద్యోగులు ప్రతినిధులు పాల్గొన్నారు, ఇది కార్పొరేషన్ యొక్క ప్రయాణం మరియు భారతదేశం యొక్క అణుశక్తి ల్యాండ్స్కేప్లో దాని కీలక పాత్రను ప్రతిబింబిస్తుంది. సంస్థ యొక్క అన్ని ప్రధాన భవనాలు రంగురంగుల లైట్లతో వెలిగించబడ్డాయి. ఉద్యోగులందరికీ స్వీట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అక్టోబరు 4, 1967న స్థాపించబడిన యు సి ఐ ఎల్ దేశం యొక్క అణు విద్యుత్ ఉత్పత్తికి కీలకమైన యురేనియం యొక్క అన్వేషణ, ఉత్పత్తిలో కీలక పాత్ర పోషించింది. గత ఐదు దశాబ్దాలుగా, కంపెనీ భారతదేశ ఇంధన భద్రతకు మాత్రమే కాకుండా స్థిరమైన పద్ధతులు మరియు సమాజ అభివృద్ధిపై దృష్టి సారించింది. వేడుకల సందర్భంగా, యుసిఐఎల్ యొక్క మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ సంతోష్ కుమార్ సత్పతి, డైరెక్టర్ టెక్నికల్ మనోజ్ కుమార్ మరియు జిఎం ఈఎస్ ఎం ఎస్.రావు, కార్పొరేషన్ యొక్క విజయాలు మరియు భవిష్యత్తు కార్యక్రమాలను హైలైట్ చేస్తూ కీలక ప్రసంగం చేశారు. "మేము మా చరిత్రను ప్రతిబింబిస్తూ, పర్యావరణ సుస్థిరత మరియు సమాజ సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ మా కార్యాచరణ సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి కూడా మేము ఎదురుచూస్తున్నాము. బాధ్యతాయుతమైన మైనింగ్ పద్ధతుల పట్ల మా నిబద్ధత మేము మా కార్యకలాపాలను విస్తరిస్తున్నప్పుడు మాకు మార్గదర్శకంగా కొనసాగుతుంది," అని రావు పేర్కొన్నారు. తుమ్మలపల్లె యూనిట్లో వేదికపై ప్రముఖులచే దీపం వెలిగించడం. ఈ ఈవెంట్ యూ సి ఐ ఎల్ యొక్క వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించే ఈవెంట్ల శ్రేణిని కలిగి ఉంది, మైనింగ్ టెక్నాలజీలో పురోగతి, చుట్టుపక్కల కమ్యూనిటీలలో పునరావాస ప్రయత్నాలు, పర్యావరణ ప్రభావాన్ని తగ్గించే కార్యక్రమాలు ఉన్నాయి. తుమ్మలపల్లె యూనిట్లో యూసీఐఎల్ ఉద్యోగులు సేఫ్టీ స్కిట్ ఆడారు. గ్రీన్ మైనింగ్ టెక్నాలజీలను అవలంబించడం తన లక్ష్యాన్ని నొక్కి చెబుతూ, పరిశోధన మరియు అభివృద్ధిలో కంపెనీ గణనీయంగా పెట్టుబడి పెట్టింది. విపిన్ కుమార్ శర్మ యాంకరింగ్




చేశారు.ముఖ్యంగా, ఈ ప్రాంతంలోని యువతకు సాధికారత కల్పించే లక్ష్యంతో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించేం దుకు యూసిఐఎల్ స్థానిక విద్యా సంస్థలతో భాగస్వామ్యం కలిగి ఉంది. "మా శిక్షణా కార్యక్రమాలు ఉద్యోగ అవకాశాలను సృష్టించడానికి స్థానిక నివాసితుల నైపుణ్యాన్ని పెంచడానికి రూపొందించబడ్డాయి" అని సుమన్ సర్కార్, డిజిఎం మిల్, కిషోర్ భగత్ తెలిపారు. సం స్థ యొక్క విజయానికి గత 25 సం వత్సరాల నుండి తమ సేవలను అందించినందుకు అత్యుత్తమ ఉద్యోగులను గుర్తిస్తూ తుమ్మలపల్లె యూనిట్లో జరిగిన అవార్డుల వేడుకతో వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ముగిశాయి, సోంజోయ్ ఛటర్జీ, ఎన్ వి .రెడ్డి, వై.చంద్ర శేఖర్,.కె వి మోహన్ రెడ్డి, పి.భద్రదాస్,ఎన్ వివి ఎస్ బాబు, రాంబాబు బి ఎం జి .సురేష్ కుమార్, కె.ఎస్ వి.సుబ్బారావు, నిపేంద్ర కుమార్ సింగ్. ఈ సంఘటన యూ సిఐఎల్ యొక్క శ్రేష్ఠత సంస్కృతికి మరియు ప్రేరేపిత శ్రామిక శక్తిని పెంపొందించడానికి దాని అంకితభావానికి నిదర్శనం. సీనియర్ అధికారులు కేక్ కట్ చేశారు. యూసిఐఎల్ తన తదుపరి అధ్యాయంలోకి అడుగుపెడుతున్నప్పుడు, .బి.శ్రీకాంత్, సి.మతివానన్, ఎల్.కోటేశ్వరరావు, కె.నాగరాజు, జె.డి.కన్నన్, హిమాన్షు తివారీ, డా.బి.నవీన్ కుమార్ రెడ్డి, టి.సి.ఎస్.రెడ్డి, ఇ.రాజు, హుస్సనయ్య, వాసుదేవ్ రెడ్డి, గంగాధర్, మునీర్, లక్ష్మీ రంగయ్య, రవి. తుమ్మలపల్లె యూనిట్లో జరిగిన కార్యక్రమంలో శంకర్, పి.శ్రీహర్ష, గౌతం కొల్లూరు, అమ్జత్ అలీ, ఎన్.వి.రెడ్డి, బి.టి.రావు, ఆర్. రాజేష్, ఎస్.కె.గుప్తా, ఎస్.కె.శర్మ, గోపీనాథ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్! పాలన మీద దృష్టి పెట్టండి

### – డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: ఏపి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్! పాలన మీద దృష్టి పెట్టాలని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సనాతన ధర్మం, హిందూ ధర్మం గురించి పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు హాస్యాస్పదమన్నారు. అమ్మకు అన్నం పెట్టని ప్రబుద్ధుడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తా అన్నట్లుందన్నారు. ఉట్టికి ఎక్కలేనమ్మ, స్వర్గానికి ఎగురుతా అన్నచందంగా ఉందన్నారు. నేను హిందువు, నా ప్రాణం పోయేవరకు సనాతన ధర్మం కోసం పోరాడుతా అని పవన్ వ్యాఖ్యలు ఆత్మవంచన అన్నారు. భార్య హిందువు.. కాదు క్రిస్టియన్, అలాగే చిన్న కూతురు హిందువు.. కాదు క్రిస్టియన్, అందుకు తిరుపతి ఆలయంలో డిక్లరేషన్ పై సంతకం పెట్టిందని పవన్ వ్యాఖ్యానించారని తెలిపారు. పెద్దలు, ఇంట గెలిచి రచ్చ గెలవాలమన్నారని, పవన్ నిజంగా హిందూ ధర్మం, సనాతన ధర్మం పట్ల చిత్తశుద్ధి ఉంటే ముందు తన ఇంట్లో అమలు చేయాలని తులసిరెడ్డి సూచించారు. సమాజంలో హిందూ ధర్మాన్ని, సనాతన ధర్మం గురించి చెప్పేవాళ్లు, సాధుపుంగవులు, ఆధ్యాత్మిక వేత్తలు చాలా మంది ఉన్నారన్నారు. పవన్ కోర్టు ధిక్కారానికి పాల్పడడమే కాకుండా సనాతన ధర్మాన్ని దూషించే వారికి కోర్టులు అనుకూలమని వ్యాఖ్యానించడం గర్హనీయమన్నారు. తన ప్రాయశ్చిత్త దీక్ష డ్రామా అట్టర్ ఫ్లాప్ అయిందని, ఆ డ్రామాలు మాని పాలనపై దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల్లో సంపద కేంద్రాలు దరిద్ర కేంద్రాలుగా దర్శనమి స్తున్నాయని మండిపడ్డారు. పారిశుధ్యం లేక విషజ్వరాలు సంభవిస్తు న్నా యని, రోడ్లు అధ్వానంగా ఉన్నాయన్నారు. విధులు, నిధులు లేక స్థానిక ప్రభుత్వాలు ఉత్సవ విగ్రహాలుగా ఉన్నాయన్నారు. అటవీ అనుమతులు రాక అనేక జాతీయ, రాష్ట్ర ప్రాజెక్టులు, రహదారుల పనులు ప్రారంభం కాలేదన్నారు.

## అనాధ వృద్ధురాలిని హక్కున చేర్చుకున్న అనాధాశ్రమం



యర్రగుంట్ల, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తిప్పలూరు ఎద్దుల పెద్ద శేషమ్మ అనాధ శరణాలయం లో వల్లూరు మండలం దుర్గాయపల్లిలోని లక్ష్మమ్మ (70) ఎవరూ లేని అనాధ వృద్ధురాలని శుక్రవారం అనాధ శరణాలయ నిర్వహకుడు ఎద్దుల నాగేంద్ర హక్కున చేర్చుకుని ఆశ్రమానికితీసుకువెళ్లారు. ఆశ్రమ నిర్వాహకులు నాగేంద్ర మాట్లాడుతూ ఎలాంటి అనాధ వృద్ధులు ఎక్కడున్నా సరే మాకు తెలియజేసి అనాధలకు సహాయం అందించవలసిందిగా కోరారు.

## అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలో నడిబొడ్డున వెలసిన అంకాలమ్మ దేవస్థానంలో శుక్రవారం పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి దంపతులు వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాల్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రుల పూజ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం అమ్మవారి ఆశీస్సులతో ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా చేయడం జరుగుతుందని వాటిలో భాగంగా శుక్రవారం సాయంకాల సమయాన వేద పండితులచే శాస్త్రృత్తంగా సాంప్రదాయబద్ధంగా అమ్మవారికి అంకురార్పణము ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని, ఆ అంకాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి అందాలని మనసారా వేడుకోవడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాల్ గంగాధర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల, దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండలం లోని ఫెర్టిలైజర్స్ వ్యవసాయ పురుగుల మందు షాపుల వ్యవ సాయ రైతులకు సంబంధించిన ఎరువుల దుకాణదారులు ప్రతి షాప్‌లో స్టాక్ రిజిస్టర్లు బిల్ బుక్కులు ఏ విధంగా నమోదు చేస్తు న్నారు వాటి వివరాలను పరిశీలించి స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేయ డం జరిగిందని వ్యవసాయ అధికారి జాకీర్ షరీఫ్ తెలిపారు. శుక్రవారం కలసపాడు మండలంలోని ఎరువుల దుకాణాల షాపు లను ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి జాకీర్ షరీఫ్ మాట్లాడుతూ కలసపాడు మండలంలో వ్యవసాయ రైతులకు మందుల షాపుల యజమానులు నాణ్యత పై ప్రత్యేక దృష్టితో రైతులకు వరి పంటలో సుడి దోమ, ఆకు ముడత పై యాజమాన్యం యొక్క మందులు అందరి దగ్గర అందుబాటులో ఉన్నవా.. లేవా అనే విషయం పై షాపుల యజమానులు నాణ్యత పై రైతులకు అవగాహన కల్పించడం, నిషేధించబడిన కలుపు మందులు, ఇతరత్రాఎలాంటి తప్పులు చేయడం జరిగినా అమ్మకంలో వ్యత్యాసం జరిగితే కఠిన చర్యలు తీసుకొన బడు నని ఆయన పేర్కొన్నారు.

## జమ్మలమడుగు ఆర్డీవో గా బాధ్యతలు చేపట్టిన ఆదిమూలం సాయి శ్రీ



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: శుక్రవారం నాడు జమ్మలమడుగు ఆర్డీవోగా ఆదిమూలం సాయి శ్రీ ఆర్డీవో కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని తెలియజేశారు. జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రజలకు రెవెన్యూపరమైనటువంటి సమస్యలు వారి యొక్క మండల స్థాయిలో పరిష్కారం కాకుంటే నేరుగా తనని కలవచ్చని ప్రజలకు తెలియజేశారు.

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్సులు రద్దు

### ఏడిఏ నరసింహారెడ్డి



కమలాపురం మేజర్‌న్యూస్: డీలర్లు ఎరువులను అధిక ధంకు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని ఏడిఏ నరసింహారెడ్డి తెలిపారు. కమలాపురం వ్యవసాయ డివిజన్ పరిధిలోని వల్లూరు, ఎర్రగుంట్ల, కమలాపురం, వీరపు నాయునిపల్లి మండలాల ఎరువులు,విత్తనాల, పురుగుమందుల డీలర్స్‌కి శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించరు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు పురుగుమందులు విత్తనాల చట్టం కు లోబడి వ్యాపారం చేయ వలసిందిగా డీలర్లకు తెలిపారు. యూరియా ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువగా అమ్మరాదని తెలిపారు.స్టాక్ రిజిస్టరు, బిల్ బుక్, స్టాక్ బోర్డు అందరూ తప్పని సరిగా షాప్ నందు ఉంచుకోవాలన్నారు. అలాగే స్టాక్ రిజిస్టర్‌కు ఎరువుల నిల్వలకు వ్యత్యాసం లేకుండా చూసుకోవాలి. పురుగు మందుల డీలర్లుకు ప్రభుత్వం ద్వారా అనుమతి పొందిన పురుగుమందులు మాత్రమే అమ్మాలని సూచించారు.అలాగే నిషేధించబడిన పురుగుమందులు అమ్మరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు ఎం.సరస్వతి, సాయిజ్యోతి, శ్యాంబాబు మరియు కమలాపురం ఎర్రగుంట్ల వల్లూరు వీరపునాయినిపల్లె,మండలాల డీలర్లు పాల్గొనడం జరిగినది

## బద్వేలులో వైభంగా దసరా ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

### శ్రీ శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో..

స్వామివారి దసరా సంబరాల్లో భాగంగా శుక్రవారం భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారినీ పూలతో అలంకరించి భక్తులకు దర్శనం కలిగేలా ఏర్పాటు చేశారు. అనంత రం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు వినియోగించారు

## ఈనెల 10న రాజ్యాంగంపై అవగాహన సదస్సు

### ఏపి దళితమిత్ర సంఘం అధ్యక్షుడు కె.రామంజనేయులు



వేంపల్లె, మేజర్‌న్యూస్: ఈనెల 10న కడప ప్రెస్ క్లబ్ లో భారత రాజ్యాంగంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ దళితమిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కైపు రామాంజనేయులు అన్నారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, సదస్సు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు, వారి రాజకీయ ప్రయోజనాల కోసం దళితుల మధ్య చిచ్చుపెట్టి వర్గీకరణ పేరుతో పబ్బం గడుపుతున్నట్లు ఆరోపించారు. రాజ్యాంగంపై అవగాహన లేనందున ఈ దుస్థితి ఏర్పడిందని అభిప్రాయపడ్డారు. దళితులు, గిరిజనులు, మైనారిటీ, బడుగు బలహీన వర్గాలందరికీ అతీతంగా ఐక్య కార్యాచరణ కోసం అవగాహన సదస్సు ఏర్పాటు చేశామన్నారు. మేధావులు, అభ్యుదయ, ప్రజాస్వామ్య, లౌకిక వాదులను ఆహ్వానించి తద్వారా రాజ్యాంగ విలువలు, వాటి అమలు గురించి సమాజానికి ఈ సదస్సు ద్వారా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. అంబేద్కర్ సేవా సమితి ఛైర్మన్ బి.రామంజనేయులు, ఉపాధ్యక్షులు పుల్లయ్య, కమతం రాజా, వడ్డెర సంఘం అధ్యక్షుడు సంటెన్న, కొమ్మెర రాజ, ఖాదర్ బాషా, దళిత నాయకుడు పుల్లయ్య పాల్గొన్నారు.

## లింగాల మండలంలో సర్వసభ్య సమావేశం




లింగాల మేజర్‌న్యూస్: లింగాల మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అలవలపాటి రమాదేవి మాట్లాడుతూ ఈ మండల సమావేశంలో ఎక్కడ కూడా తాగునీటి సమస్య, ఆరోగ్య సమస్యలు కానీ తలెత్తకుండా చూడాలని ఆమె సూచించారు. ఎమ్మార్వో ఈశ్వరయ్య మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకొస్తే వాటిని చూసి పరిష్కరిస్తామని ఆయన అన్నారు. లింగాల ఎంపీడీవోగా శ్రీనివాసులు రెడ్డి శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. మండల వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ మండలంలో 9 ఆర్ బి కే పరిధిలో ఈక్రాప్ పంట నమోదు 100% జరిగాయని ఈ కేవైసీ కూడా జరిగిందని ఆయన అన్నారు. ఏపీఎం వీరాంజనేయులు మాట్లాడుతూ గతంలో డాక్రాలో ఉన్నవారికి మాత్రమే లోన్స్ ఇచ్చేవారమని ఇప్పుడు డాక్రాలో లేకున్నా వారికి కూడా ఏదైనా బిజినెస్ చేసుకుంటూ ఉంటే వారికి లక్ష నుండి 5 లక్షల రూపాయల వరకు లోన్స్ ఇస్తామని అది కూడా రూపాయి ఒడ్డికే ఇస్తామని ఆయన అన్నారు. ఎంఈఓ రామకృష్ణయ్య మాట్లాడుతూ మన మండలంలో అన్ని స్కూళ్లలో టీచర్స్ అందుబాటులో ఉన్నారని విద్యార్థుల హాజరు కూడా సరిగ్గా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ మనోహర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

# ములకలచెరువు ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన హరి నారాయణ



ములకలచెరువు, మేజర్ న్యూస్ ములకలచెరువు నూతన ఎంపీ డీవోగా హరి నారాయణ బాధ్యతలను శుక్రవారం స్వీకరిం చారు ఆయన మాట్లాడుతూ.. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తానన్నారు మండలంలో పచ్చదనం పరిశుభ్రతను పెంపొందించేందుకు తొలి ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు ఆయనకు పలువురు స్వాగతం పలికారు.

# గాయత్రిదేవిగా అలంకారంలో దర్శనమిచ్చిన కన్యకా పరమేశ్వరి దేవి



మదనపల్లె, మేజర్ న్యూస్ : శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవం గా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు ఓం ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది వాసవి కన్యకా పరమేశ్వరి నవరాత్రి మహెూత్సవాల్లో అత్యంత వైభవంగా నిర్వ హిస్తున్నామన్నారు. నవరాత్రి వేడుకల్లో భాగంగా శు క్రవారం అమ్మవారు గాయత్రి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చా రన్నారు. రోజు సుప్రభాతం, అభిషేకము, కలశస్థాపన, నవగ్రహారాధన, దుర్గా సప్తశతి పారాయణము, మహామంగళ హారతి తీర్థప్రసాద వినియోగం, రోజు సాయంత్రం విశేష అలంకారంతో ప్రాకా రోత్సవం జరుగుతాయి. ఆర్యవైశ్య సంఘం కుల బాంధవులు పాల్గొన్నారు.

# ఎద్దులవారిపల్లెలో వానరానికి అంత్యక్రియలు

తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలం ఎద్దులవారి పల్లెలో శుక్రవారం ఓ వానరం గ్రామంలోని చింత చెట్టు నుండి ప్రమాద వశాత్తు కింద పడి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న గ్రామ స్తులు వానరానికి పూల మాలలు అలంకరించి పూజలు చేసి మేళ తాళాలతో ఊరేగింపు నిర్వ హించి గ్రామం బయట అంత్య క్రియలు పూర్తి చేశారు. వానరం మృతి చెందిన ప్రదేశంలో త్వరలో గుడి నిర్మించడానికి గ్రామస్తులు చర్చించుకుంటు న్నారు. అయితే ఎద్దులవారి పల్లి గ్రామంలో ముస్లిం మైనారిటీలు కుల మతాలకు అతీతంగా మానవత్వమే మతంగా వానరం అంత్య క్రియల్లో పాల్గొనడం విశేషం.



# మర్యాద 'రాజన్న'

(మొదటి పేజీ తరువాయి)



ఉన్నప్పుడు కూడా తమ పార్టీ కార్యక్రమాలకు ఎటువంటి లోటు లేకుండా చూసుకోవడంలోనూ, అధిష్టానం ఆదేశించిన గంటలోపు ఎటువంటి కార్యక్రమాలు అయినా సక్సెస్ చేసే దమ్ము ధైర్యం జగన్మోహన్ రాజుకు ఉండడంతో అధిష్టానం కూడా ఆయనకు అత్యంత ప్రాధాన్యత అందిస్తుంది. టిడిపి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో రాజంపేట టికెట్ ఆశించి రాజంపేటలో అనేక కార్యక్రమాలు నిర్వహించడం, నారా లోకేష్ యువగలం పాదయాత్ర రాజంపేట నియోజకవర్గంలో కొనసాగిన సమయంలో ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆయన చేసిన కృషి అధిష్టానం దృష్టిని ప్రత్యేకంగా ఆకర్షించింది. అందుకే ఆయన పనితీరు పార్టీ పట్ల ఆయనకున్న చిత్తశుద్ధిని గుర్తించి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించారు. 2024 ఎన్నికల్లో ఆ బాధ్యతలను చక్కగా నెరవేర్చారు. ఎన్నికల ముందు గాని ఎన్నికల తర్వాత గాని విధానపరమైన విషయాల పైన విమర్శలు చేశారు కానీ ఏ నాయకుడి పైన వ్యక్తిగత విమర్శలు చేసిన దాఖలాలు చమర్తికి లేవని అందుకే ఆయనను మర్యాద 'రాజన్న' అని అభిమానులు పిలుచుకుంటున్నారు. రాజకీయాలలో అంత మర్యాద పనికిరాదు అనే నానుడు ఉన్న దిగజారే రాజకీయాలు తాను చేయనని చెబుతుండడం, సమస్యలు ఎన్ని ఉన్నా అధిష్టానం ఆదేశాలనే పాటిస్తుండడంతో జగన్ రాజు రాజకీయం రాజకీయాల్లో కొత్త వరవడిని సృష్టిస్తోంది.

**ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత అదే తీరు**

ఎన్నికల ముందు వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో టిడిపి పార్టీని బలోపేతం చేసేందుకు, ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను చేపట్టేందుకు జగన్ మోహన్ రాజు చేసిన కార్యక్రమాలు రాజంపేట నియోజకవర్గంలోనే కాకుండా పార్లమెంట్ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. ఎన్నికల ముందు ఎలా అయితే పార్టీ విజయానికి, కార్యకర్తల భద్రతకు ప్రాధాన్యత ఇచ్చారో ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత టిడిపి అధికారంలోకి వచ్చిన రోజు నుండి ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు, చంద్రబాబు ప్రజలకు ఇచ్చే పథకాలు ప్రజల చెంతకు చేర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. రాజకీయాలలో గట్టిగా అరిచే నాయకులు, లేదా కోపం వస్తే అధికారులు బండ



బూతులు తిట్టే నాయకులు, లేదా ప్రతిపక్ష పార్టీలపై దుమ్మెత్తి పోసే నాయకుల కొనసాగుతున్న ఈ తరుణంలో రాజకీయాలలో హుందా రాజకీయాలు ఎలా చేయాలో చమర్తి ని చూసి నేర్చుకోవచ్చు. కుల ప్రాతిపదికన, మత ప్రాతిపదికన, ప్రాంత ప్రాతిపదికన కొనసాగుతున్న రాజకీయాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాలను టిడిపికి దగ్గర చేసేందుకు జిల్లా అధ్యక్షులుగా జగన్మోహన్రాజు చేస్తున్న కృషి అతి త్వరలోనే మంచి ఫలితాలు ఇవ్వనున్నాయి. ఎవరు ఏమనుకున్నా ముందు నడిచేవాడు నలుగురిని నడిపించేవాడు ఎప్పుడు ఆదర్శవంతంగా ఉండాలన్నదే జగన్ మోహన్ రాజు అభిమతం ఆయన అభిమానులు తెలియజేస్తున్నారు. రాజంపేట నియోజకవర్గం తో పాటు పార్లమెంటు నియోజకవర్గం లో కూడా రోజురోజుకీ జగన్ రాజు తన ప్రత్యేకతను చాటుకుంటూ టిడిపి బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు.

**పార్టీ అభివృద్ధి తన లక్ష్యం**

టిడిపి పార్టీ నీ అన్నమయ్య జిల్లాలో బలోపేతం చేయడమే లక్ష్యంగా చమర్తి జగన్మోహన్ రాజు పనిచేస్తున్నారని, రాజకీయాలలో, పార్టీలలో, సమాజంలో అనేకమందితో అనేక విభేదాలు ఉండొచ్చని, ఈ విభేదాలు కేవలం విధానపరమైనవే కానీ వ్యక్తిగతమైనవి కావని, కాబట్టే జిల్లా అధ్యక్షుని హెూదాలో పార్టీ బలోపేతానికే చమర్తి మొదటి ప్రాధాన్యత ఇస్తారని ఆయన అనుచరులు, అభిమానులు తెలియజేస్తున్నారు. రాజకీయాలంటే దోచుకోవడం కాదని, రాజకీయాలను అడ్డం పెట్టుకొని భారీగా ఆస్తులు కూడగట్టుకోవడం కాదని, అధికారం ఉన్నా లేకున్నా కార్యకర్తలకు అండగా, పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించే నాయకులకే విశ్వసనీయత ఉంటుందని, అందుకే జగన్మోహన్రాజు పనితీరుపై అధిష్టానం కూడా అంతే సంతృప్తిని వ్యక్తం చేస్తూ, ఎప్పటికప్పుడు తీసుకోవలసిన చర్యలపై సూచనలు సలహాలు అందిస్తుందని పలువురు తెలియజేస్తున్నారు. తన విద్యా సంస్థల ద్వారా అనేకమంది పేదలకు ఉచిత విద్యను అందిస్తూ వారి భవిష్యత్తుకు తోడ్పడుతున్న ఆయన రాజకీయ భవిష్యత్తు మాత్రం ముమ్ముందు మరింత గొప్పగా ఉండబోతుందని పలువురు తెలియజేస్తున్నారు. సౌండ్ పొల్యూషన్ కంటే వర్క్ డెడికేషన్ తోనే మంచి విజయాలు సాధించగలమని ఇప్పటికే చమర్తి నిరూపించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించేలా అధిష్టానం ప్రోత్సాహంతో ముందడుగు వేస్తున్నారు. మరి అవకాశం కోసం, అధికారం కోసం పాకులాడకుండా, అధిష్టానం ఏది చెబితే తూచా తప్పకుండా పాటించే జగన్మోహన్ రాజు లాంటి నాయకులు టిడిపిలో ఉండడం నిజంగా టిడిపి పార్టీకి కలిసి వచ్చే అంశం. ఏది ఏమైనా పని చేసే వారికి పదవులు అవే వస్తాయి అనే నానుడికి జగన్మోహన్ రాజే ప్రత్యేక నిదర్శనం. మొత్తానికి రాజకీయాలలో హుందా రాజకీయాలు నడుపుతూ మర్యాద రాజన్నగా చమర్తి జగన్మోహన్ రాజు పేరు పొందడం సంతోషించదగ్గ అంశం.

# జూదరుల అరెస్టు

## - రూ.23,000 వేలు నగదు సీజ్

మదనపల్లె రూరల్, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణం, నీరుగట్టు పల్లెలోని కాట్లాటపల్లె రోడ్డులో శుక్ర వారం రాత్రి పోలీసులు పేకాట స్థావ రంపై దాడులు నిర్వహించి ఏడు గురు జూదరులను అరెస్టు చేశారు. అరెస్టు అయిన పేకాటరాయుళ్ల చెంత రూ.23,000 రూపాయల నగదును సీజ్ చేశారు.ఇందుకు సంబంధించి వన్ టౌన్ సీఐ చాంద్ బాషా, ఎస్.ఐ అన్సర్బాషా మీడియాకు తెలిపిన వివరాలు కాట్లాటపల్లె రోడ్డులోని ఓచెట్టు కింద పెద్ద ఎత్తున పేకాట ఆడుతున్నట్లు డిఎస్పీ కొండయ్య నాయుడుకు మందస్తు సమాచారం అందిందన్నారు.డిఎస్పీ ఆదేశాలతో వన్ టౌన్ సీఐ చాంద్ బాషా, ఎస్ఐ అన్సర్ బాషా వెంటనే తన సిబ్బందితో వెళ్లి పేకాట స్థావరంపై దాడులు జరిపి, ఏడుగురు జూదరులను అదుపులోకి తీసు కున్నట్లు తెలిపారు.పట్టుబడ్డ నిందితుల వద్ద రూ.23, 000 నగదు సీజ్ చేసి,పేకాట రాయుళ్లను పోలీస్ స్టేషనుకు తరలించి విచారణ అనంతరం వారిపై ఏపీ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డవారిపై కఠినచర్యలు తీసుకోవాలని డిఎస్పి ఆదేశాలతో ఏడుమంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు సీఐ,ఎస్ఐలు తెలిపారు.




# జిల్లా సమగ్ర ఆర్థికాభివృద్ధికి 2వ వందరోజుల ప్రణాళికను రూపొందించండి

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి,మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా ఆర్థికా భివృద్ధికి అన్ని ప్రభుత్వ శాఖలు 2వ వందరోజుల ప్రణాళికను రూపొందిం చాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ నందలి విని వీడియో కాన్ఫరెన్స్ హాలులో 2వ వందరోజుల ప్రణాళిక రూపకల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూర దృష్టితో విజన్ ఆంధ్ర 2047 తీసుకురావడం జరిగిందన్నారు. జిల్లాలోని కీలక రంగాలు, అంశాలపైన దృష్టి సారించి జిల్లా అభివృద్ధి ప్రణాళికలను రూపొం దించాలన్నారు. ఆశించిన ఫలాలు అందుకునేందుకు సమగ్ర నివేదికలు రూపొందించాలన్నారు.రానున్న ఐదు సంవత్సరాల (2024-25 నుండి 2028-29)లో జిల్లాను అన్ని రంగాలలోఅభివృద్ధి చేసే విధంగా ఆయా శాఖలు ప్రణాళికలు రూపొందించుకుని.. లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో సిపిఓ వెంకట్ పెద్దయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



జమ్మలమడుగు కన్యతీర్థంలో శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో అమ్మవారు.



బద్వేల్‌లో శ్రీ పార్వతీ దేవి అలంకారం భక్తులకు దర్శనమిచ్చారు



ముద్దనూరులో శ్రీ పార్వతీ దేవి అలంకారంలో అమ్మవారు.



బద్వేల్ అమ్మవారి శాలలో దుర్గాదేవి అలంకారం భక్తులకు దర్శనమిచ్చారు



జమ్మలమడుగు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ గాయత్రి దేవి అలంకారం



చెన్నూరులో శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకరణలో చౌడేశ్వరి అమ్మవారు



పులివెందులలో మీనాక్షి దేవి అలంకారంలో అమ్మవారు



వల్లూరులో రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో అమ్మవారు

# నిషేధించిన పురుగు మందులను విక్రయించరాదు

## వ్యవసాయ అధికారిని శ్రీదేవి



చెన్నూరు మేజర్‌న్యూస్: అనుమతి లేని,నిషేదించిన పురుగు మందులను విక్రయిం చరాదని చెన్నూరు మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీదేవి అన్నారు. శుక్రవారం చెన్నూరు మండలంలోని ఎరు వులు, పురుగు మందుల దుకా ణాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిని మాట్లాడుతూ అనుమతులు లేని నిషేధించిన పురుగు మందులు, కాలం చెల్లిన మం దులను రైతులకు విక్రాయించరాదని హెచ్చరించారు. ఎరువులు, పురుగు మందుల కోసం వచ్చి న రైతులకు పురుగుమందులే ఇవ్వాలని ఆలా కాకుండా వేరొక మందులు జతగా తీసుకోవాలని రైతులను ఇబ్బందులు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపామన్నారు.ఎరువుల దుకా ణం ముందు సూచిక బోర్డును ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు స్టాక్ వివరాలను బోర్డుపై ఉంచా లని సూచించమన్నారు.౹ైతులు కొనుగోలు చేసిన పురుగు మందుల బిల్లులను తప్పకుండా తీసుకోవాలన్నారు. డీలర్లు రిజిస్టర్లలో విక్రయాల వివరాలు పక్కాగా నమోదు చేయాలని సూచించమన్నారు.

# మహిళా పోలీస్ వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

## అక్టోబర్ 1న పించను పంపిణీలో భాగంగా ప్రమాదానికి గురైన మహిళా పోలీస్

## మెరుగైన వైద్య చికిత్సలు అందజేయాలని ఆసుపత్రి యాజమాన్యానికి కలెక్టర్ సూచన

రాయచోటి, మేజర్ న్యూస్ రాజంపేట డివిజన్ సుండుపల్లి మండలం పొలిమేరపల్లి గ్రామ సచివాలయంలో మహిళా పోలీస్ గా విధులు నిర్వహిస్తున్న ఏ. వరలక్ష్మి అక్టోబర్ 1న పింఛను పంపిణీ నిమిత్తం వెళుతుండగా అనుకోకుండా ప్రమాదానికి గురి కావడం జరిగింది. ఈ విషయాన్ని సుండుపల్లి మండల ఎంపీడీవో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి దృష్టికి తీసుకురావడం జరిగింది. అనంతరం సదరు మహిళా పోలీసును చికిత్స నిమిత్తం రాయచోటి నందలి సాయి ప్రశాంత్ హాస్పిటల్ లో చేర్పించి చికిత్స అందించడం జరుగుతోంది. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి స్థానిక సాయి ప్రశాంత్ హాస్పిటల్ కి వెళ్లి ప్రమాదానికి గురైన మహిళా పోలీస్ వరలక్ష్మిని పరామర్శించి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఆమెకు అందు తున్న వైద్య చికిత్స గురించి సంబంధిత వైద్యులతో మాట్లా డారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం తరపున రూ. 50వేల ఆర్థిక సహాయాన్ని జిల్లా కలెక్టర్ అందజేయడం జరిగింది. ఆమెకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని ఆసుపత్రి యాజమాన్యానికి జిల్లా కలెక్టర్ సూచిం చారు. ప్రభుత్వం తరపున తనకు ఆర్థిక సహాయం అందజేసిన కలెక్టరుకు మహిళా



పోలీస్ వరలక్ష్మి, వారి కుటుంబ సభ్యులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

# జాతీయ జట్టుకు మోడల్ స్కూల్ క్రీడాకారిణి

పుల్లంపేట, మేజర్ న్యూస్ ఈనెల రెండవ తేదీ నుండి వెస్ట్ గోదావరి జిల్లా పెదవేగి లో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 19 ఎస్‌జిఎఫ్ సాఫ్ట్ బాల్ పోటీల లో మోడల్ స్కూల్ క్రీడాకారిని జాతీయ జట్టుకి ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ నీలకంఠరావు తెలియ జేశారు. ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి మధు లత ఫస్ట్ ఇయర్ ఎంపీసీ రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యధిక ప్రతిభ కనబరిచి జాతీయ జట్టుకు ఎంపి కైంది. జాతీయ పోటీలు మహా రాష్ట్రలోని ఔరంగా బాద్‌లో జరుగు తాయి. ఈ సందర్భంగా ఎస్‌జిఎఫ్ అండర్ 19 సెక్రటరీ శారద, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ లీలా శ్రీహరి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



# పులివెందుల ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి పరచిన ఘనత వైయస్ కుటుంబముదే

## వంద రోజుల్లోనే పులివెందుల ప్రాంతాన్ని మట్కా, జూదం , అక్రమ మైనింగ్ లతో భ్రష్టు పట్టించిన ఘనత బీటెక్ రవి, రాంగోపాల్ రెడ్డిదే టీడిపి నాయకులపై మండి పడ్డ పులివెందుల వైఎస్సార్సీపీ నాయకులు.

పులివెందుల, మేజర్‌న్యూస్ : గత రెండు రోజులుగా రామగోపాల్ రెడ్డి, బిటెక్ రవి  మట్కా, జూదం, అక్రమ మైనింగ్ గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు, దొంగే దొంగ అన్నట్లు గా ఉంది అని, పులివెందుల వైకాపా నాయకులు బీటెక్ రవి వ్యాఖ్యలపై మండిపడ్డారు. శుక్రవారం స్థానిక జగన్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మీరు అధికారంలోకి రాగానే సజావుగా సాగుతున్న మైనింగ్ వ్యవస్థను, మైనింగ్ లీజు దారులను భయపెట్టి మీ వద్దకు రప్పించుకొని వారి నుంచి మీ నాయకులకు అక్రమంగా మైనింగ్ కార్యకలాపాలను కట్టపెట్టింది వాస్త వం కాదా, మా కమిషన్ మాకు ఇచ్చి మైనింగ్ యథేచ్ఛగా జరుపుకోవచ్చు అని మీరు, మీ నాయకులు మాట్లాడటం మీకు గుర్తు లేదా, సాక్ష్యాత్తు జిల్లా ఎస్పీనే అక్రమ మైనింగ్ ఉంది అంటే మీరు భుకాయించడం ఎంత వరకు సమంజసం, మీరు ఈ విషయం పై ఎక్కడ ప్రమాణం చేయగలవు చెప్పు, ఏ మాత్రం అవగాహన లేకుండా నువ్వు మాట్లాడుతున్న టిఫెన్ బైరిటీస్ గనులు గాని మరేదైనా గనుల లీజులు గానీ మా స్వంత పార్టీ నాయకులు , మా అనుచరులు చేస్తు న్న మైనింగ్ లీజులు,కార్యకలాపాలు కూడా ప్రభుత్వ నిబంధనలు మేర లేకపోతే వాటిని ఆపించిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి, మా వైఎస్ కుటుంబానికి మాత్రమే దక్కుతుంది, దీని గురించి కాస్తా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది, నీకు ఇది నాకు అది అని దామాషా ప్రకారం  కమీషన్లు, మామూల్ల మత్తులో జోగుతూ ప్రజా వ్యవస్థను చిన్నా భిన్నం చేస్తూ ఈ రోజు ఒక చిన్న గ్రామం లో హత్యలు చేసుకొనేదానికి కూడా జిలేటెన్ స్టిక్స్ లభిస్తున్నాయి అంటే ఈ ప్రభుత్వ వ్యవస్థ ఎంత అధ్వాన్నం గా ఉందో ఒక సారి వెన్నక్కి తిరిగి చూసుకోవాలని, నిజంగా వైఎస్ ప్రతాప్ రెడ్డి అక్రమంగా , నిభందనలు కు వ్యతిరేఖంగా జిలేటిన్ స్టిక్స్ అమ్మిన దాఖలాలు లేవు, ప్రస్తుతం ఆయనకు లైసెన్స్ కూడా లేదు అనేది తెలియని  దౌర్భాగ్య స్థితి ప్రస్తుత ప్రభుత్వ ప్రతినిధికి నెలకొందా అని అడుగుతున్నాం..ప్రతాప్ రెడ్డి కి 2021 మార్చి లోనే లైసెన్స్ రద్దు చేయడం జరిగింది.దీని పై త్వరలోనే పరువూ నష్టం దావా కూడా వేయబోతున్నం అని, ఎంత సేపు ఆ స్కూల్ లో బల్లలు లేవు , ఈ స్కూల్ లో మరుగుదొడ్లు లేవు అని కాకుండా నువ్వు ఎమ్మెల్సీ గా ఎన్నిక అయ్యినప్పుడు నుంచి గానీ, ఈ వంద రోజుల్లో గానీ ఒక్క కుర్చీ గానీ, ఒక్క బెంచి గానీ ఎక్కడైనా ఇచ్చావా అని, నాడు నేడు క్రింద స్కూళ్ల దశ దిశ మార్చిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదే అని, వంద రోజుల పాలన లో కూటమి నాయకులు  శాండ్ రీచ్ ల్లో , హౌసింగ్ సైట్ లలో ఉన్న వేల టన్నుల ఇసుక  దౌర్జన్యంగా , అక్రమంగా రవాణా చేయలేదు అని చెప్పగలరా ఉచిత ఇసుక అనేది కేవలం పత్రికా ప్రకటనలకు మాత్రమే పరిమితం అయ్యింది తప్ప ప్రజలకు ఎవ్వరికీ ఇసుక అందుబాటులోకి రాలేదు అనేది వాస్తవం కదా , టీడిపి నాయకులు ప్రజలకు అధిక



ధరలకు ఇసుకను అమ్మిన మాట వాస్తవం కాదా, మీకు చిత్త శుద్ధి వుంటే వీటన్నింటి పై ప్రమాణం చేయడానికి మీరు సిద్ధమేనా.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్మించిన మెడికల్ కళాశాలకు సాక్షాత్తూ జాతీయ వైద్య విద్యా మండలి 50 సీట్లు మంజూరు చేస్తే వాటిని వద్దు అని చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అని, అతనికి వత్తాసు పలికి మీ ఇద్దరు పులివెందుల ప్రాంత ద్రోహులుగా చరిత్రలో నిలిచారని, పులివెందులలో గత ప్రభుత్వం లో  మట్కా, జూదం ఆడితే ఎంతటి వారిని అయిన ఉపేక్షించే పరిస్థితి లేకుండా ఉండేది అనేది వాస్తవం అని, మా ప్రభుత్వంలో వైఎస్సార్సీపీకి చెందిన వ్యక్తి  మట్కా ఆడుతుంటే అతని పై  ఎన్నో సార్లు  పులివెందుల పోలీసులు ఎన్ని కేసులు నమోదు చేస్తే అతని తరు పున వైఎస్ కుటుంబం ఒక్కరోజు కూడా వత్తాసు పలకలేదని అనేది పోలీసు రికార్డులు పరిశీలిస్తే అర్థం అవుతుంది అని, పులివెందుల అభివృద్ధి అనే మాట మాట్లాడే అర్హత కూడా మీకు లేదని, పులివెందుల అభివృద్ధి పై చిత్త శుద్ధి ఉంటే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి  హయం లో మిగిలిన 10 శాతం అభివృద్ధి పనులు పూర్తి చేసి మిమ్మల్ని మీరు నిరూపించుకోవాలని, పులివెందుల లో ఎస్టీల భూమలను తక్కువ ధరకే కొనుగోలు చేసి అదికారులను మేనేజ్ చేసి డికే టి భూములను నువ్వు ఎలా నీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకున్నావ్ రాంగోపాల్ రెడ్డి, దీని పై నువ్వు విచారణకు సిద్ధమేనా, ఇక నైనా మంచి బుద్ధి తెచ్చుకొని ప్రజలకు మేలు చేకూర్చే పనులు చేయాలని పత్రికముఖంగా తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, సింహాద్రిపురం మండల వైకాపా నాయకులు శ్రీకాంత్ రెడ్డి, వేముల మండల నాయకులు సాంబశివారెడ్డి, జెసిఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్, ఓతూరు రసూల్, జేసిఎస్ ఇంచార్జ్ చంద్రమౌళి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మాజీ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి ఇతర వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యనారాయణను పరామర్శించిన ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య



పులివెందుల, మేజర్‌న్యూస్ :  పులివెందుల లోని వైయస్సార్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు తుమ్మలపల్లి సూర్యనారాయణను పరామర్శించడానికి వచ్చిన ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ నేడు పులివెందులకు వచ్చిన సందర్భంగా ఆయన పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని స్వాతంత్రం వచ్చిన నాటి నుండి షెడ్యూల్డ్ కులాలకు 15 శాతం రిజర్వేషన్లు మించలేదు 1950లో నూతన రాజ్యాంగంలో ఆనాటి జనాభాకు అనుగుణంగా ఇచ్చిన రిజర్వేషన్లు దాదాపు 75 సంవత్సరాలు దాటిన మరియు ఎస్సీ జనాభా పదిరెట్లు పెరిగిన కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లు పెంచలేదు దేశంలోని రిజర్వేషన్లు ఆయా కులాల జనాభా వారు ఒకే విధంగా లేరు ఎస్సీ కులాల జనాభా సేకరణ గత ప్రభుత్వాలు నిష్పక్షపాతంగా సర్వే చేయలేదు ఎస్సీ కులాల జనాభా సేకరణ విషయంలో అక్రమాలు జరిగినవి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాదిగల జనాభా ఎక్కువ ఉన్నప్పటికీ మాదిగలు తక్కువ ఉన్నట్లు ఒక సామాజిక వర్గానికి చెందిన దళిత అధికారులు ప్రభుత్వాలకు తప్పుడు సమాచారం ఇవ్వడం జరిగిందని నేడు పులివెందులలో ఏపిఎమ్ఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు ఎస్సీ లోని 59 కులాలలో జనాభాను సర్వే చేయాలి రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సచివాలయాల్లో కులగణంకాల నమోదు కేంద్రం ఏర్పాటు చేసి ఎస్సీలోని ఉప కులాల వారు సెల్ఫ్ డిక్లరేషన్ దరఖాస్తు చేసుకోవాలని వీరి కంటే ముందు మూడు తరాల వారి వివరాలతో కులగణంకాలు కూడా స్పష్టం చేయాలని అట్టి కుల గణాంకాల డిక్లరేషన్ పైన తాసిల్దార్  ఎంపీడీవోలు పం చాయతీ సెక్రటరీలు వీఆర్వోలు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆయన అన్నారు.  ఈ కార్యక్రమంలో డప్పు చర్మకారుల రాష్ట్ర కన్వీనర్ కే నాగభూషణం మాదిగ ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ కృష్ణమూర్తి మాదిగ మైలవరం మండల అధ్యక్షులు కే విజయ్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు  ఉలిమెల్ల గంగులయ్య మాదిగ అంబకపల్లి అంజి మాదిగ తదితరులు పాల్గొన్నారు

# రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ జిల్లా కన్వీనర్ల ఎన్నిక

## రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి




కడప ఏడురోడ్లు, మేజర్ న్యూస్: రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నూతన కమిటీల ఎన్నిక కోసం జిల్లాల కన్వినింగ్ కమిటీలను ఏర్పాటు చేసినట్లు ఆ  పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి తెలియజేశారు. శుక్రవారం  ఆయన తమ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. రాష్ట్ర కమిటీ అందుబాటులో ఉన్న సభ్యులతో బుధవారం సమావేశం నిర్వహించామని ఇందులో రాయలసీమ వ్యాపతంగా పార్టీ పునర్నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ఇందులో భాగంగా ఇదివరకే అనంతపురం పుట్టపర్తి కడప జిల్లాల కమిటీలను రద్దు చేసినట్లు ప్రకటించామన్నారు  ప్రస్తుతం తాత్కాలికంగా మహాసభలు జరిగే వరకు కన్వినింగ్  కమిటీలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర కమిటీలో నిర్ణయించుకున్నామని, అందులో భాగంగానే సత్యసాయి జిల్లా కన్వీనర్ గా మల్లెల గంగాధర్, అనంతపురం జిల్లా కన్వీనర్ గా అక్బర్, కడప జిల్లా కన్వీనర్ గా షేక్ మక్బూల్ బాషా లను రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని వెల్లడించారు ఆ జిల్లా కన్వినింగ్ కమిటీలు  మహాసభల ఏర్పాట్లను త్వరగా నిర్ణయించుకోవాలని సూచించారు ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సిద్ధిరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# టిబి, కుష్ఠు నివారణపై శిక్షణ



కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్: కడప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రములు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల వైద్యాధికారులకు టీబీ మరియు లెప్రసి గురించి ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ 04-10-2024,  05-10-2024 తేదీలలో డాక్టర్ కే.నాగరాజు డి ఎమ్ హెచ్ ఓ ఆధ్వర్యంలో డాక్టర్ రవిబాబు, అదనపు డిఎమ్‌హెచ్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. వైద్యాధికారులు టీబీ మరియు లెప్రసి కేసులను గుర్తించి వారికి సరైన కాలములో ట్రీట్మెంట్ ఇచ్చి వారి యొక్క అడ్రస్‌ను ఏఎన్ ఎమ్ ద్వారా ఆన్లైన్  చేయవలెనని డాక్టర్ రవిబాబు చెప్పడం జరిగినది. డాక్టర్ కే. నాగరాజు మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ గురించి ప్రతి గర్భవతిని అభా ఐడి నందు లింక్అప్ చేయవలెనని మరియు మాతృమరణములు సంభవించకుండా హైరిస్క్ గర్భవతులను ముందుగా గుర్తించి వారికి అవసరమైన సేవలను అందించి సలహాలు ఇవ్వవలెనని చెప్పారు. అదేవిధంగా ప్రతి శిశువుకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వవలెనని, కె.జి.బి.వి.స్కూల్స్ నందు విద్యార్థినులకు హెచ్.బి. టెస్ట్ చేసి టాబ్లెట్ ఐరన్ పోలిక్ యాసిడ్ ఇవ్వవలెననీ చెప్పారు. డాక్టర్ శశి భూషణ్ రెడ్డి  ప్రాథమిక ఆరోగ్య కేంద్రముల యందు ప్రతి నెల హెచ్.డి.ఎస్ సమావేశము నిర్వహించవలెనని చెప్పారు. ఈ కార్యక్ర మమునకు డాక్టర్ ఉమామహేశ్వర కుమార్ డి.ఐ.ఓ, డాక్టర్ హరిపుల్ల మాస్టర్ ట్రైనర్, పట్టణ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల వైద్యాధికారులు, మనోహర్ ఫిజియోథెరపిస్ట్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఎప్పటి నుంచి అమలు చేస్తుంది

## వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం నాయకులు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ :  ఆంధ్రప్రదేశ్‌లోని  కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ఎప్పటి నుంచి అమలు చేస్తుందని వైఎస్ఆర్సిపి విద్యార్థికి విభాగం రాష్ట్ర ప్రధాన  రామ్  లక్ష్మణ్  రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా కోశాధికారి రాఘవేందర్ రెడ్డి లు కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా పత్రికాముఖంగా సమా చారాన్ని తెలియజేస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పైన పూర్తయిందని ఇది మంచి ప్రభుత్వం అని ప్రచారం చేసు కుంటున్నా కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలు గురించి మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు .ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అన్ని అమలు చేసి తర్వాతే ఇది మంచి ప్రభుత్వమని  అనిపించుకోవాలని సూచించారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారే పథకాలను అమలు చేయాలంటే భయం వేస్తోందని ఖజానా ఖాళీగా ఉందని చెబుతుండడంతో అసలు సూపర్ సిక్స్ పథ కాలు అమలు అవుతాయ అని ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి మునుముందు  ముసళ్ళ పండగే అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం నాయకులు భాగ్యరాజ్, షేక్ హర్షద్, ఆర్ సాయి, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ

## స్టాక్ రిజిస్టర్ గోడౌన్ పరిశీలించిన వ్యవసాయ అధికారులు





పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మండలంలో ఉన్నటు వంటి ఎరువుల దుకాణాలు మరియు పురుగుమందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి పులివెందుల మండలం జి నాగలక్ష్మి మరియు ఏ డి ఏ ఆఫీసు నందు టెక్నికల్ ఏవో గా పనిచేస్తున్నటువంటి ఎస్ సునీల్ కుమార్ రెడ్డి తనిఖీ చేయడం జరిగినది. డిబిటి మెషిన్ నందు ఎరువుల స్టాకు వివరా లను మరియు స్టాక్ రిజిస్టరు మరియు ఎరువుల గోడౌన్ ను పరిశీలించడం జరిగినది. రైతులకు రవి సీజన్ కు అవసరమైనటువంటి ఎరువుల లభ్యత ను పరిశీలించి ఎరువుల కొరత ఎక్కడా కూడా రాకుండా ఉండాలని పులివెందుల మండలం డీలర్లకు సూచించడం జరిగినది. ఇందులో యూరియా యొక్క వివరాలను కూడా పరిశీలించడం జరిగినది. ఎరువులు ఏవైనా అవసరమైతే తమకు తెలియజేయాలని వారు జిల్లా వ్యవసాయ అధికారి కడప వారికి తెలియపరుస్తామని మండల వ్యవసాయ అధికారి పులివెందుల వారు తెలియజేయడం జరిగినది. డీలర్లు అమ్మినటువంటి ఎరువులు కచ్చితంగా డి బి టి మెషిన్ నందు పొందుపర చాలని సూచించడం జరిగినది. నకిలీ విత్తనాలు కానీ ఎరువులు కానీ పురుగుమందులు కానీ రైతులకు అమ్మిన యెడల చర్యలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ఎరువుల దుకాణ యజమానులు తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీ రాజ్ డిఇగా బాధ్యతలు



వేంపల్లె, మేజర్ న్యూస్: పంచా యతీ రాజ్ శాఖ డిఇగా డి.సుధాకర్ రెడ్డి శు క్రవారం బాధ్యతలు స్వీకరిం చారు. ముందుగా పంచాయతీ రాజ్ శాఖ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ మండలంలో జరిగే అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# చెన్నూరు ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన కిరణ్ మోహన్ రావు



చెన్నూరు మేజర్‌న్యూస్ : చెన్నూరు మండల పరిషత్ అభివృద్ధి అధి కారిగా బి.కిరణ్ మోహన్ రావు శు క్రవారం బాధ్యతలు చేపట్టారు.సత్య సాయి జిల్లాలో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మం డలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో మండ లాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చే స్తా న న్నా ర ు. ఇ క్క డ ఎంపిడిఓగా పని చేస్తున్న సుబ్రహ్మణ్యం శర్మ నందికొ ట్కూరుకు బదిలీపై వెళ్లారు.ఈ సందర్భంగా నూతన ఎంపిడిఓకు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# కూర్మావతార పల్లకిలో శ్రీవారు



సింహాద్రిపురం మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం కొలు వైయున్న శ్రీ వారిఆలయంలో శుక్రవారం 2 వ రోజ దసరా శరన్నవరాత్రి వేడు కలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శు క్రవారం స్వామి వారికి శ్రీ వెన్నపూస విజయవర్దన్ రెడ్డి లక్ష్మీ కాంతమ్మ దంపతులు మరియు అక్క లు జగన్మోహనరెడ్డి జయవీణ దంపతుల శ్రీ వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. .ప్రధాన అర్చక స్వామి శ్రీ డి హరి ప్రసాద్ శర్మ. పైడిపాళం శ్రీ హరి ప్రసాద్ శర్మల స్వామివారికి అస్త్రోత్రర శత నామాలిపంచామృత అభిషేకం పూజలు నిర్వ హన జరిగింది. పూజ కార్యక్రమాలకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్ర సాదాలను అందుకున్నారు. వాటిలో భాగంగా సాయంకాల సమయాన స్వామి వారు కుర్మావ తారా పల్లకి లో భక్తుల కు కన్నుల విందుగా దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళల కోలాట ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శాఖ, మండల మహాసభలను జయప్రదం చేయండి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శివకుమార్



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలో సుందరయ్య కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల రేపు నెలలలో జరిగే శాఖ, మండల మహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ నెల 6వ తేదీ నుండి శాఖ మహాసభలు కొనసాగి ఈ నెల చివరికి పూర్తి పూర్తయితాయని నవంబర్ 3వ వారం లో మండల మహాసభలు రెండు రోజుల పాటు నిర్ణయించున్నామని ఈ సభలలో పార్టీ సభ్యులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాల కార్యక్రమాలను, ఉద్యమ అనుభవాలను నిర్మాణాన్ని సమీక్షించి రాబోవు మూడు సంవత్సరాల కాలానికి భవిష్యత్తు ఉద్యమ కర్తవ్యాలను పార్టీని గ్రామ గ్రామాన విస్తరింపచేసే విధంగ మహాసభల్లో లోతైన చర్చలను చర్చించనున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బి.హరి, గండి సునీల్ కుమార్, కార్యకర్తలు ఎద్దు రాహుల్, నందవరం.గోపాల్ లు పాల్గొన్నారు.

# విహార యాత్రలు విజ్ఞానాన్ని పెంపొందిస్థాయి

## జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

కడప కలెక్టరేట్, మేజర్‌న్యూస్: విహార యాత్రలు విద్యార్థుల్లో విజ్ఞానాన్ని, ఆలోచనా శక్తిని పెంపొందింపజేస్తాయని.. జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల నుండి "ఏపీ దర్శన్" పేరుతో జిల్లా నుండి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 500 మంది విద్యార్థులతో విజ్ఞాన విహార యాత్రకు బయలుదేరిన బస్సులను.. కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు లతో కలిసి.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి జెండా ఊపి ప్రారంభించారు.అంతకుముందు ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో.. ఏపీ దర్శన్ పేరుతో జిల్లా నుండి విజ్ఞాన విహార యాత్రకు బయలుదేరిన 10వ తరగతి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గైడ్స్‌తో కలెక్టర్ అధ్యక్షతన ప్రేరణ సమా వేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తోపాటు.. జిల్లా ఎస్పీ హర్ష వర్ధన్ రాజు, డిఎఫ్ఓ సందీప్ రెడ్డి, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవీ రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతే టి మాట్లాడుతూ స్వర్ణాంధ్రప్రదేశ్-2047 లక్ష్యంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో.. వైఎస్ఆర్ జిల్లా నుండి ఎపి దర్శన్ విజ్ఞాన విహార యాత్రను 10వ తరగతి విద్యార్థుల కోసం వినూత్నంగా ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో 10వ తరగతి చదువుతున్న విద్యా ర్థిని విద్యార్థులను ప్రోత్సహిస్తూ దసరా సెలవుల్లో కడప నుండి అరకు దాకా ఏపీ దర్శన్ పేరుతో విజ్ఞాన విహారయాత్రను రూపొందించడం జరిగింద న్నారు. జిల్లాలోని 370 పైగా ప్రభుత్వ పాఠశాలలు, జడ్పీ పాఠశాలలు, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, గురుకుల పాఠశాలలో చదువు




తున్న 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించి ఈ విజ్ఞాన యాత్ర కోసం ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ విజ్ఞాన యాత్ర ఈనెల 4వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఏడు రోజులపాటు జరుగుతుందని అన్నా రు.జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ ఎపి దర్శన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 500 మంది విద్యార్థులను ఈ విజ్ఞాన యాత్రకు పంపడం జరిగిందన్నారు. విద్యార్థుల్లో విద్య, వైజ్ఞానిక మేథాశక్తిని పెంపొందిం చేలా ఈ కార్యక్రమాన్ని వినూత్న రీతిలో జిల్లా యంత్రాంగం సరికొత్తగా రూపకల్పన చేయడం జరిగిందని రాష్ట్రంలోనే మొదటిసారి ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ యాత్రకు వెళ్లే విద్యార్థులు వివిధ రకాల కొత్త ప్రాంతాలకు వెళుతున్నందున ప్రతీ చోట జాగ్రత్తగా, గైడ్ ల సమక్షంలో వారి పర్యవేక్షణలోనే దర్శనీయ ప్రదేశాల్లో తిరగాలన్నారు. ఈ పత్రికా సమా వేశంలో కడప, జమ్మలమడుగు ఆర్డీవోలు జాన్ ఎర్విన్, సాయిశ్రీ, డిటీసీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి అనురాధ, ఐ అండ్ పీఆర్ ఎడి వేణుగోపాల్ రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గైడ్లు తదితరులు పాల్గొన్నారు